

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 18, నవంబర్ 2024 | 16 పేజీలు


## సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికను సిద్ధం చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

# కొత్త ఎయిర్‌పోర్ట్ పనులు షురూ!

2 లో..

- తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్ట్
- రూ.205 కోట్లు విడుదల
- 2 రోజుల్లో పనులు ప్రారంభం..!
- విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రూ.205 కోట్లు విడుదల
- విమానాశ్రయాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వేగంగా అడుగులు



హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణలో ఇప్పటివరకు కేవలం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు మరో ఎయిర్‌పోర్ట్ కూడా అందుబాటులోకి రానుంది. అది ఎక్కడో కాదు.. తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెప్తున్న వరంగల్‌లోనే. ఖిల్లా వరంగల్ మండలం మామూనూరు ప్రాంతంలోని ఎయిర్‌పోర్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే కసరత్తు షురూ చేయగా.. ప్రస్తుతం మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ విస్తరణకు.. కావాల్సిన భూసేకరణ కోసం మంత్రుల బృందం ఇటీవలే మామునూరు ప్రాంతంలో పర్యటించిన విషయం తెలిసిందే. అయితే.. విమానాశ్రయ విస్తరణకు మొత్తంగా 253 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా.. ఈ దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

## ఆ ఊళ్లో ప్రాణ భయం... కావాలి మంత్రి అభయం...



- మా ఊరికి దయ్యం పట్టింది అంటున్న జంగాలపల్లి గ్రామ ప్రజలు...
- మూఢనమ్మకాలతో ప్రజలు ఆందోళనకు గురికావద్దంటున్న గ్రామంలో విద్యావంతులు...
- వైద్య ఆరోగ్యశాఖ వారు హెల్త్ క్యాంపులకు ముందడుగు...
- గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్ట్ ఉపయోగం ఉత్తిదేనా...?
- మంత్రి సీతక్క హెల్త్ క్యాంప్ నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపాలంటున్న ప్రజలు...

2 లో..

## ప్రజా పాలన విజయోత్సవ సభకు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి



రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ

2లో...

ప్రభాతవార్త, సుబేదారి: ప్రజా పాలన విజయోత్సవ సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే విజయోత్సవ సభ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తో కలిసి మంత్రి కొండా సురేఖ పరిశీలించారు.

## నేడు కాళోజీ కళా క్షేత్రం ప్రారంభం..

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార: కాళోజీ కళాక్షేత్రాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు సాంస్కృతిక రంగానికి ఇది మరొక మైలురాయి 4.25 ఎకరాల్లో రూ. 95 కోట్లతో నిర్మాణం...



7లో..

- కళల కాణాచికి మరో మణిహారం.
- ఓరుగల్లు సిగలో మరో మందారం..
- మురిసిపోతున్న కళామతల్లి

# ఆ ఊళ్లో ప్రాణ భయం... కావాలి మంత్రి అభయం...




ములుగు జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్న మంత్రి హరీష్ రావు...

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:** కంప్యూటర్ యుగంలో మానవుడు విభిన్న రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ అన్ని రంగాల్లో దూసుక పోతున్నా ఇప్పటికి చాలా మంది ఈ మూఢ నమ్మకాల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. అన్నింటిలో ప్రమాదకరం మూఢనమ్మకాలు. అయితే ఈ మూఢ నమ్మకాల వలన చాలా మంది అనేక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇవి ఎక్కువగా నేటికీ గ్రామాల్లో పాతుకపోయి ఉన్నాయి. దయ్యాలు అని లేక మాయలు, మంత్రాలు అంటూ అనేక మంది నిద్రలేని కాల రాత్రులు గడుపుతున్నారు. ఇంకొంతమంది ఆ ఊరిలో ఉంటే అరిష్టమని ఊరు విడిచిపెట్టి పోతున్నారు. ఆ గ్రామం నిశిరాత్రిని చూసి హడలెత్తిపోతోంది. చీకటి పడితే చాలు ఒక్కరు కూడా గడప దాటి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. అంతేకాదు చీకటి వేళ ఒకరిని ఒకరు చూసి భయపడిపోయే భయానక పరిస్థితులు గ్రామంలో ఉన్నాయంటే నేటి ఈ నాగరిక ప్రపంచంలో ఎవరు నమ్మలేరు. కానీ ఆ గ్రామంలో ఈ భయానక పరిస్థితులు నెలకొనడం వెనుక.. పెద్ద కారణమే ఉంది...

**భయం గుప్పెట్లో జంగాలపల్లి గ్రామం...**

ములుగు జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న జంగాలపల్లి గ్రామంలో పైన చెప్పుకున్న విధంగా విచిత్ర పరిస్థితులతో కూడిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. తమ గ్రామానికి ఏదో కీడు పట్టిందని, గ్రామంలో శాంతి పూజలు చేయాలని గ్రామస్తులు విస్తృత చర్చలు జరుపుతున్నారు. ఆ గ్రామ ప్రజలలో మూఢ నమ్మకాల విశ్వాసాల కారణంగా మరింత భయాందోళన వ్యక్తమవుతోంది. గ్రామంలో జనాలు ఉన్నట్టుండి పిట్టల్లా రాలిపోతుంటారు. ఎందుకు చనిపోతున్నారో తెలియక.. ప్రాణాలు కోల్పోతున్న వారిని కాపాడుకోలేక.. చనిపోతున్న వారి సంఖ్యను లెక్కపెట్టుకుంటూ ఆ గ్రామస్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతుంటారు. అచ్చంగా అలాంటి భయానక సన్నివేశాలే ఆ గ్రామంలోనూ నెలకొన్నాయి. జంగాలపల్లి గ్రామంలో సెప్టెంబర్ రెండో వారం నుంచి ఇప్పటి వరకు గ్రామానికి చెందిన సుమారు 20 మంది చనిపోయినట్టు గ్రామ ప్రజలు చెబుతున్నారు. సెప్టెంబర్ రెండవ వారం నుండి ఇప్పటివరకు మృతి చెందిన వారిలో ఎక్కువ శాతం ఒకే రకమైన వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నారని తెలుపుతున్నారు. అనారోగ్యం బారిన పడిన వారు రెండు మూడు రోజులలోపే ప్రాణాలు కోల్పోతున్నారని, తమ గ్రామానికి ఏదో దుష్టశక్తి ఆవహించిందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామానికి కీడు సోకిందని.. ఇక్కడే ఉంటే తామూ చనిపోతామనే భయంతో కొంత మంది ఊరు విడిచి వెళ్లి పోతున్నారు.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక హెల్ప్ క్యాంప్ నిర్వహణకు చొరవ చూపాలి.**

జంగాలపల్లి గ్రామానికి చెందిన ఔత్సాహిక విద్యావంతులు కొందరు మాత్రం.. ఈ గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల బృందంతో జంగాలపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి, ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా జంగాలపల్లి గ్రామ ప్రజల్లో నెలకొన్న మూఢనమ్మకాలను పారదోలి, వారిలో భయాందోళనలను తొలగించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉంది. గ్రామంలో మరణాల సంఖ్య పెరిగి పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, రక్త నమునాలు సేకరించి జ్వరాలు రావడానికి కారణాలు తేల్చాలని విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా దెయ్యం పేరిట జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మృతి చెందిన కుటుంబీకులకు మనోధైర్యం చెబుతూ, గత మరణాలు జరిగిన కారణాలపై అవగాహన సదస్సులు కూడా కల్పించాల్సిన అవసరం ఉందని గ్రామానికి చెందిన యువకులు తెలుపుతున్నారు.

**గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్ట్ ఉపయోగం ఉత్తిదేనా...?**

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ములుగు జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్ట్ పై ఈ సందర్భంగా ములుగు జిల్లా వాసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టులో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం అంతా ఉంటుందని గత ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం ఆ ప్రాజెక్టు లాంచ్ సందర్భంగా గొప్పలు చెప్పింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన హెల్త్ ప్రొఫైల్ లో భాగంగా ములుగు జిల్లాలో 18 ఏళ్లు పైబడిన వారందరి ఆరోగ్య సమాచారాన్ని సేకరించి, ఒక నివేదికను తయారు చేస్తారని ఆ సందర్భంలో చెప్పింది. సర్వే అనంతరం వారికి డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తారని తెలిపింది. జిల్లాలో వైద్య సేవలను మరింత విస్తరింపజేసేందుకు ఈ సర్వేను చేపట్టినట్లు ఆ సమావేశంలో మంత్రి హరీష్ రావు తెలిపారు. ములుగు జిల్లాలో 40 రోజుల్లో సర్వే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సర్వేలో మొత్తం 197 బృందాలు పనిచేస్తాయని, హెల్త్ ప్రొఫైల్ సర్వే కోసం రూ. 10 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా సేకరించిన వివరాలు.. అత్యవసర చికిత్స సమయంలో ఉపయోగపడుతాయని మంత్రి హరీష్ రావు వివరించారు. మరి ఆనాడు హెల్త్ ప్రొఫైల్ సర్వే కోసం కేటాయించిన 10 కోట్ల నిధులు ఏమయ్యాయి... హెల్త్ ప్రొఫైల్ సర్వేలో సేకరించిన ప్రజల ఆరోగ్య వివరాలు ఏమయ్యాయో, ఒకవేళ ఆ వివరాలు జిల్లాలో ఉంటే, ఆ వివరాలను బట్టి ప్రస్తుతం మరణించిన వారు ఏ విధంగా మరణించారో తెలుసుకోవచ్చు కదా అని ప్రజలు అంటున్నారు. ఆ సర్వేలో ఏమైనా అవకతవకలు జరిగినయా అనే కోణంలో అప్పటి జిల్లా అధికారుల పైన విచారణ జరిపించాలని ప్రజలు మంత్రి సీతక్కను కోరుతున్నారు.

**జంగాలపల్లి గ్రామంలో మూడు రోజులు ప్రత్యేక వైద్య శిబిరం...**

**యన్. గోపాలరావు, డిఎం అండ్ హెచ్ఓ, ములుగు జిల్లా.**

జంగాలపల్లి గ్రామంలో జరుగుతున్న వరుస మరణాల నేపథ్యంలో నేటినుండి మూడు రోజులు వరుసగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాం. ఈ మెగా హెల్త్ క్యాంపులో అనారోగ్య బాధితుల నుండి రక్త నమూనాలు, పలు రకాల పరీక్షలు నిర్వహించి, వారి అనారోగ్యానికి సంబంధించి పూర్తి కారణాలు అన్వేషిస్తాం. మూఢనమ్మకాలతో ప్రజలు అపోహాలకు పోవద్దు. పారాసిటమల్ వంటి టాబ్లెట్లు అధికంగా వాడటం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి.

# 24న యాదవ వన సమారాధనను జయప్రదం చేయండి

**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**ఖమ్మం అర్బన్ నవంబర్ 17 ప్రభాతవార్త**

ఈనెల 24 ఆదివారం రోజున యాదవుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు నిచ్చారు. రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు యాదవ వనభోజనాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం లో వారు మాట్లాడుతూ ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రమేష్ యాదవ్, లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు యాదవ్, చ్నిన్న మల్లేష్ కురుమ, పగడాల మధు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న, చేతుల నాగేశ్వరరావు , దుబాకుల వెంకటేశ్వర్లు, దుబాకుల శ్రీనివాస్, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, కన్నబోయిన రవి, బొంతల అశోక్, మెండెం వెంకటేశ్వర్లు, నన్నే పోయిన పద్మ, బొల్లి కొండలు, తెల్లబోయిన రమణ , కాసు వెంకటేశ్వర్లు , కనకబండి విజయలక్ష్మి పాల్గొన్నారు.

# కొత్త ఎయిర్‌పోర్ట్ పనులు షురూ!

మొదటిపేజీ తరువాయి

ఎయిర్‌పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రూ. 205 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ జీవో జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను వేగంగా సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి ఆర్‌అండ్‌బీ శాఖ లేఖ కూడా రాసింది. మామునూర్ విమానాశ్రయ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిధి ఒప్పందాన్ని జీఎమ్మార్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కొత్తగా సేకరించే 253 ఎకరాల భూమిని రన్ వే విస్తరణకు, నెవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టాలేషన్ విభాగాల కోసం నిర్మాణాలకు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), టెర్మినల్ బిల్డింగ్ కోసం వినియోగించనున్నారు. అయితే.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో మామూనూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో ముందడుగు పడింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 19న వరంగల్‌లో పర్యటించనుండగా.. ఇందులో భాగంగానే మామునూరు విమానాశ్రయ పనులను ఆయన ప్రారంభించనున్నట్లుగా సమాచారం. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది. ఈ క్రమంలోనే.. వరంగల్ అభివృద్ధిపై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే.. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మామునూరు విమానాశ్రయాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వేగంగా అడుగులు వేస్తోంది.

# ప్రజా పాలన విజయోత్సవ సభకు ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఇందిరా మహిళా శక్తి గ్రూపులు ఏర్పాటు చేసే స్టాల్స్ ను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రజా ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. విజయోత్సవ సభ ఏర్పాట్లను సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. సభా ఏర్పాట్ల విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విజయోత్సవ సభ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు సురేఖ, సీతక్క అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో అధికారులకు ప్రజలు సహకరించాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

ఇంటింటి సర్వేలో అధికారులకు స్థానిక ప్రజలు సహకరించాలని తహసిల్దార్ ముజాహిద్ కోరారు. నా గినేనిప్రోలు గ్రా మంలో నాగినేని ప్రోలు గ్రామ పంచాయతీ లో సామాజిక, ఆర్థిక, ఉపాధి ,రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను ఆదివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఈ ప్రాంత ఏన్యూమరేటర్ సర్వే పనితీరును అభినందించారు అలాగే మిగతా సర్వే సిబ్బంది వేగవంతం చేయాలని ఆదేశించారు . సర్వే జరుగుతున్న తీరుపై సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ బాలయ్య ను అభినందించారు గ్రామములో 60 సర్వే పూర్తి చేశారని చెప్పారు కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉన్న ఆధార్ కార్డ్స్ వివరములు అన్నియు దగ్గర పెట్టుకొని మీ వద్దకు వచ్చిన ఏన్యూ మరేటర్ స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎదుర సింహరాజు, .గ్రామ పంచాయిత సెక్రెటరీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీ తారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆ ధ్వర్యంలో నిర్వ హించే నిత్యా న్నదాన పథకానికి ఆదివారం ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రం వెస్ట్ గోదావరి జిల్లా తణుకు మండలానికి చెందిన నిమ్మగడ్డ కిషోర్, క్రాంతి దంపతులు రూ. లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన ఇన్స్ పెక్టర్ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# అందుబాటులోకి సూఫర్ స్పెషాలిటీ క్లినిక్ సేవలు

<u>నెల్లికుదురు,నవంబర్ 17,ప్రభాతవార్త</u>

తొర్రూరు పట్టణవాసులకు ముత్యాన్ సూఫర్‌స్పెషాలిటీ క్లినిక్‌తో వివిద వ్యాదులకు ప్రత్యేక డాక్టర్ల నిపుణులచే ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడనుందని జిల్లా వినియోగదారుల ఫోరం కన్వీనర్ వింజమూరి సుధాకర్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు అన్నారం రొడ్డులో ముత్యాన్ సూఫర్‌స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ...మంచి అనుభవం కలిగిన డాక్టర్లు బచ్చు సిందు (ఎంఎస్ డిఓ) కంటి వైద్య నిపుణురాలు, బచ్చు చందు కృష్ణ (ఎస్‌ఎసిఎచ్) యూరలాజిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్న క్లినిక్‌లో న్యూరో, డయాబెటిక్, కార్డియాలాజీ, చెవి, ముక్కు, గొంతు వంటి వాటికి ప్రత్యేక సౌకర్యవంతమైన చికిత్స ఉన్నందున తొర్రూరు పట్టణవాసులే కాకుండా, గ్రామాల ప్రజల సేవలను ఉపయోగించుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అనీల్, వెంకట్‌రెడ్డి, పిఆర్ఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భవననిర్మాణ కార్మికులకు సంక్షేమపథకాలు అందించాలి

<u>*గార్ల, నవంబర్17 ప్రభాతవార్త:*</u>



భవననిర్మాణ కార్మికులు దరఖాస్తులు చేసుకున్న సంక్షేమపథకాల పెండింగ్‌లో క్లైమ్‌లను వెంటటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి శ్రీశైలం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కెటాయించిన బడ్జెట్‌ను ఇతర పథకాలకు వినియోగించరాదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ చేశారు. డిసెంబర్3న దంతాలపల్లిలోని దైదవెంకన్న నగర్‌లో నిర్వహించనున్న భవననిర్మాణ కార్మికుల శిక్షణ తరగతులకు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అద్యక్ష, కార్యదర్శులు జడ శ్రీను, కత్తి యాదగిరి, మౌలానామేస్త్రీ, బదుగుల వెంకన్న, నరసింహారావు, కార్మికులు, తదితరులున్నారు.

## ఘనంగా భారత్ వికాస్ పరిషత్ వనవిహార్

<u>*గార్ల, నవంబర్17 ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలోని మామిడి తోటలో ఆదివారం భారత్ వికాస్ పరిషత్ వనవిహార్‌ను ఘనంగా నిర్వహించారు. కార్తికమాసం సందర్బంగా భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆద్వర్యంలో మామిడి తోటలో వనవిహార్ నిర్వహించారు. ఈసందర్బంగా అద్యక్షులు ఆవుల శ్రీనివాస్ వ్యవహరించి ముఖ్య అతిధి చలపతిరావు పాల్గొన్న 60కుటుంబాలతో కలిసి భారతీయ సాంప్రదాయ పద్దతులలో తులసి, మారేడు, ఉసిరి మొక్కలకు పూజలు నిర్వహించారు. పిల్లలకు, మహిళలకు, దంపతులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. వనభోజనాల విశిష్టతను వారు వివరించారు. వివి నాగేందర్ భారత్ వికాస పరిషత్ లక్ష్యాలు, సంపర్క్ సంపర్క్ సహాయుగ్ సంస్కార్ సేవ సమర్పన్ గురించి వివరించారు. అనంతరం వనవిహార్‌లో పాల్గొన్న 60మంది కుటుంబాలు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, గణేష్, భూక్యహరి, విశ్వనాథం, పున్నమి చంద్, మాల్వని, జయప్రకాష్, లోయ రామకృష్ణ, నరేందర్‌రెడ్డి, ఓంప్రకాష్, భూపాల్‌రెడ్డి, లక్ష్మణ్, భగవాన్‌దాస్, లోయ ద్వారక దాస్, జగదీష్, గిల్లుడా, ఎస్‌ఎస్ లోయ, తదితరులున్నారు.



## అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలి

**-ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం**

<u>*ఖానాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త*</u>



అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలని, పెరిగిన ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశంఅన్నారు. ఆదివారం ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీనివాస్ రైస్ మిల్ వద్ద సంఘం నాయకులు చిన్నపెల్లి పోశాలు అధ్యక్షతన జరిగిన ఖానాపురం ఏరియా మిల్ అండ్ హామాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో హమాలీ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుతుందన్నారు. ఆ అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటం లేదని, పని చేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేకుండా యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురికాబడుతున్నారు అని అన్నారు. ఈ అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చటం తెచ్చి కనీస వేతనాలు అమలు చేయాల్సిన పాలకులు, యాజమాన్యాలకు, పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుటకు పాలకులు అవకాశం కల్పిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక దిక్కు కరోణ వైరస్ మూలంగా కోట్లాది మంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి. చేస్తామన్న పనులు లేక ఆకలితో అలమటిస్తూ ఉన్నప్పటికీ ఆ కార్మికులను పాలకులు ఆదుకోకుండా రోడ్లపై వదిలేసి మరింత దుర్భరమైన పరిస్థితులను కల్పించారు. ఆకిమ్కఉల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ముందుకు మాత్రం రాలేదు. అదే పెట్టుబడిదారి వర్గాలకు మాత్రం నష్టాలలో కూరుకుపోయారని అప్పులను రద్దు చేసి పెట్టుబడిదారీ వర్గాలకు, యాజమాన్యాలకి అండగా ఉన్నాయి తప్ప కార్మిక వర్గ ప్రయోజనాల్ని కాపాడుటకు ముందుకు రావడం లేదన్నారు. కావున కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిసెంబర్ 22 2024తో యాజమానులతో కార్మిక వర్గం చేసుకున్న ఒప్పందము ముగుస్తున్నందున కార్మికుల వేతనాలు పెరిగిన నిత్యవస వస్తువుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపై 50 శాతం ఇవ్వాలన్ని పని ప్రదేశాలలో సౌకర్యాలు మెరుగు పరచాలన్నారు. సంఘం నాయకులు చిన్న పెల్లి పోషన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు, కొముం య్య, గుగ్గిళ్ల రాజు, ఆదొండ శ్రీను, యాకుబ్, రమేష్, యాకయ్య, భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**ఎమ్మెల్యే మురళినాయక్**

<u>*ఇనుగుర్తి,నవంబర్ 17, ప్రభాతవార్త*</u>



తెలంగాణ రాష్ట్ర రైతులను రాజులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రాముతండాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు తాము పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి ఆర్దిక నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం మద్దతు ధరతోపాటు అదనంగా సన్నధాన్యానికి రూ.5వందల బోనస్‌ను అందించి రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహేందర్, ఏఈఓ బాస్కర్, పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, మండల పార్టీ అద్యక్షులు కూరెల్లీ సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, మురళి, మిట్టు నాయక్, సీతారాం నాయక్, సీతారాం, జనార్దన్, సూర్య, యాకాంతం, వెంకన్న, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆశీర్వాధ సభను విజయవంతం చేయాలి

<u>*దంతాలపల్లి,నవంబర్ 17, ప్రభాతవార్త*</u>



ఈ నెల 19న జరుగనున్న మహిళా ఆశీర్వాధ సభను విజయవంతం చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు బట్టునాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...వరంగల్‌లో జరిగే మహిళా ఆశీర్వాధ బారీగా జనసమీకరణ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు అవగాహాణ కల్పించి, కనివిని ఎరుగని రీతిలో సభకు తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సాదులింగారెడ్డి, పొన్నూటి బాలాజీ, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి హరికృష్ణ, బిసి సెల్ మండల అద్యక్షులు తండ చిన్నరాములు, ఏరుకొండ యాకయ్య, కారుపోతుల అనీల్, మండల నాయకులు, వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, గుండగాని ఐలయ్య, నెమ్మది యాకయ్యతోపాటు కార్యకర్తలు గనుసిరి లక్ష్మయ్య, బొల్లు వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు పనులు ప్రారంభం

<u>*ప్రభాతవార్త పినపాక, నవంబర్ 17.*</u>

మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీ వెంకటేశ్వరపురంలో ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు గౌడమ్ వరకు రహదారి సరిగా లేక ఎన్నో ఏండ్లుగా రైతులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల పంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు స్థానిక ప్రజలు తమ సమస్యను తెలపడంతో వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అధికారులు ఆదివారం రోడ్డు పనులను ప్రారంభించారు. సరైన రహదారి లేక ఇబ్బంది పడ్డ తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు పాయం వెంకటేశ్వర్లు కు స్థానిక ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ నాయకులు గోగ్గల రామకృష్ణ దొర, కాయం జగపతిరావు, వేముల శ్రీనివాసరావు, గుండారపు నారాయణ, చిన్ని కృష్ణ, గుంటుపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

*మహదేవపూర్(కాటారం), నవంబర్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన నూనవతన రాజశేఖర్, రాళ్లబండి లక్ష్మణ్ అనే వ్యక్తులు నిషేధిత గుడుంబాను అక్రమంగా తరలిస్తుండగా ఆదివారం పట్టుకున్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు..నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తన వెంట సిబ్బందితో కలిసి మహదేవపూర్ బస్టాండ్‌లో తనిఖీ చేస్తున్న తరుణంలో 10లీటర్ల నిషేధిత గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న గుడుంబాను వెంటనే స్వాధీనపర్చుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి

### -సంధి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి వినతి

*మహాముత్తారం, నవంబర్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ బోర్లగూడెం మధ్య గల తారు రోడ్డుకు మరమ్మతులు చేపించాలని, గ్రామాలలోని రోడ్డులకు సీసీ రోడ్లకు నిధులు కేటాయించాలని యువజన కాంగ్రెస్ నాయకులు సంధి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు

*కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి ఎల్‌జి గార్డెన్‌లో ఇబ్రహీంపల్లికి చెందిన మహమ్మద్ షఫీ కుమార్తె వివాహ వేడుకల్లో, బిఎల్‌ఎం గార్డెన్‌లో సంతోషం శ్రావణ్ కుమార్-మాధవి వివాహ వేడుకల్లో, ఆదివారంపేట గ్రామంలో ఆత్కూరి అనూష-సాగర్ వివాహ వేడుకల్లో, గుండ్రాత్‌పల్లి ఆకుదారి సరస్వతి-రాజేందర్, దామెరకుంటలో నగునూరి పోచయ్య గౌడ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో ఆదివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ విడుదల

*మల్హర్ రావు, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ను మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్ మరియు జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 21న ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా,,బండ ప్రకాష్ మరియు జిల్లా నాయకుల ఆదేశాల మేరకు 21వ తేదీన ప్రతి గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాడిచర్ల కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు, కారుపాకుల శంకర్, ఆకుల నరసింగం, గోస్కుల లక్ష్మయ్య, ముద్రవేణి కిష్టయ్య, కుంట సదానందం, చొప్పరి రాజు, జోడు చంద్రయ్య, రాజబాబు సదానందం , రాజయ్య ఓదేలు, భూమయ్య, సతీష్ ,ప్రశాంత్ , శ్రావణ్ రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య

### కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు


*మల్హర్‌రావు, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై సోషల్ మీడియాలో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూన్నా చల్ల నారాయణ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ తరపున కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో ఆదివారం పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బడితల రాజయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సౌమ్యుడిగా పేరుగాంచి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు మరియు ఎంతోమంది నిరుపేదలకు తమ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పై తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, రుద్రారం మాజీ వార్డ్ మెంబర్ మూడేత్తుల రమేష్ ,పాక్స్ డైరెక్టర్ సంగేమ్ రమేష్ , పాక్స్ కోప్సన్ డైరెక్టర్స్ కటకం శ్రీను, ఎడ్ల నారాయణ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపం లో సమితిసింగారం మాజీ సర్పంచ్ కుంజా శంకర్(లేటు), విజయలక్ష్మి దంపతుల కుమార్తె నాగశోభారాణి-మార్క్ వివాహ వేడుకలోపాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, సామా శ్రీనివాసరెడ్డి, బల్లెం సురేష్, సుబ్బారెడ్డి, పల్లపు తిరుమలేష్, త్రిమూర్తులు, యాకూబ్‌అలీ పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకు భద్రత కల్పించాలి

### బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి

*మల్హర్ రావు, ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ కు భద్రత కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని శాసన సభ్యునిగా, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంతోమంది నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన పుట్ట మధు హత్యకు కుట్రలు జరుగుతున్నాయని సోషల్ మీడియాలో వెలబడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో మా నాయకుడు పుట్ట మధు నా ప్రాణాలకు హాని ఉంది అని ఎన్నిసార్లు చెప్పిన వినకుండా గన్ మెన్ లను తొలగించారని, పుట్ట మధుకర్ ప్రాణాలకు ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం మరియు మంత్రి శ్రీధర్ బాబు బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని హత్యా రాజకీయాలు మని భద్రత కల్పించాలని రాఘవరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాలా యాదగిరి రావు , ఎడ్లపల్లి గ్రామ మాజీ తాజ ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్ రావు, మండల యూత్ నాయకులు అక్కినవేని సుమన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకట్ రాజు, వేల్పుల శేఖర్, నాయకులు తోకల సమ్మయ్య పిలమరి నరేష్, పంతకాని సురేష్, మద్దెల లక్ష్మణ్, ఇండ్ల శివ సారయ్య, పాడ్య స్వామి, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండెం రామానంద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త*



పీసీసీ సభ్యులు పెండెం రామానంద్‌ను ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఇటీవల హెర్నియా ఆపరేషన్ చేయించుకున్న విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేటలోని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేసేది కమ్యూనిస్టులే

*అశ్వాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త.*

పేద ప్రజల పక్షాన వాళ్లు పెరగని పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ 9వ మండల మహాసభ రామచంద్రపురం లో జరిగింది. మహాసభలకు మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ఎండగట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ప్రతి ఒక్కరికి మార్క్సిజం పరిచయం చేయాలని, సిపిఎం పార్టీ సభ్యత్వం పెరగాలంటే ముందుగా ప్రజాసంఘాలను బలోపేతం చేయాలన్నారు. 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మాచారి, నిమ్మల వెంకన్న మండల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది

**కమ్యూనిస్టులే.. సమాజ స్థితిగతులను మార్చేది మార్క్సిజమే**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు.**

**. హనుమకొండలో సిపిఐ నిరంతర రాజకీయ పాఠశాల ప్రారంభం**

హనుమకొండ బ్యూరో: నవంబరు 17: ప్రభాతవార్త:




ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, సమ సమాజ నిర్మాణానికి మార్క్సిజమే దిక్సూచని, సిపిఐ ది నూరేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరంతర రాజకీయ పాఠశాలను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన రాజకీయ పాఠశాల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల మధ్య ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ఉన్న సిపిఐ శత సంవత్సరాలు కలిగిందని, శతాబ్ద కాలంగా ఎన్నో పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రారంభించి కనుమరుగయ్యాయని అన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ కార్యకర్తలు, నాయకులపై అనేక కుట్రకేసులు బనాయించినా కూడా, జైల్లో పెట్టి చిత్రహింసలు పెట్టినా కూడా స్వాతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ విశ్రమించని పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. అంతరాలు లేని సమాజ అభివృద్ధికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, ఈ పెట్టుబడి దారి సమాజంలో అంతరాలు లేకుండా పేదవాడు, ధనికుడు తేడా లేకుండా అందరూ సమానంగా బతకాలని, సమ సమాజ స్థాపన కోసం మార్క్సిజం చూపినా సైద్ధాంతిక సిద్ధాంతంతో నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషిస్తూ అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ పెట్టుబడిదారి వ్యవస్థకు అనుకూలంగా దేశంలో ఉన్న ప్రజలు సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ లక్షలాది కోట్ల రూపాయలను వారికి రాయితీల పేరు మీద కట్ట బెడుతున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు ఏమి తెలుసుకోవాలి అనే అంశంపై రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ బోధిస్తూ కమ్యూనిస్టులు దేశంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తూనే మరోవైపు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ రాజకీయ పాఠశాల కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, మంచాల రమాదేవి, శంకర్ నాయక్, కొట్టేపాక రవి, కే. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ

**వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి**

నవంబర్ 17 ప్రభాతవార్త బాలసముద్రం :



టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్ 2 డిపోలో శనివారం మధ్యాహ్నం ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. డిపోలో అత్యధిక ఆదాయం, అత్యధిక ఇంధన పొదుపు తీసుకువచ్చిన కార్మికులను అభినందిస్తూ వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ప్రశంసాపత్రాలను వారికి అందజేశారు. ప్రతి ఒక్క కార్మికుడు వరంగల్ 2 డిపోను రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం, అత్యధిక ఇంధన పొదుపు అవార్డులు తీసుకువచ్చే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న , ఎం ఎఫ్ అమల తో పాటు డిపో లో అవార్డ్స్ పొందిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ నేతలతో ఎర్రబెల్లి సమావేశం

హన్మకొండ బ్యూరో ప్రభాత వార్త నవంబరు 17:

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ పూర్వ జిల్లా బీ ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ,నేతలతో మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చక ఇప్పటికే రైతన్నలని మోసం చేసింది. ఈ ప్రభుత్వం వచ్చాక రోజు రోజుకు తెలంగాణ లో ఎస్ టీ లపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. లగచర్ల ఘటన చాలా బాధాకరం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సన్నకారు రైతుల భూములు గుంజుకుని ఏమైనా చేస్తానంటే, తెలంగాణ సమాజం మొత్తం తిరుగుబాటు చేస్తుంది. రేవంత్ రెడ్డి సొంత జిల్లా, సొంత నియోజకవర్గ రైతులు, ప్రజలు కాంగ్రెస్ సర్కార్‌కు వ్యతిరేకంగా తిరగబడ్డారు. రేపు తెలంగాణ మొత్తం రేవంత్ సర్కార్‌పై తిరగబడుతుంది. కాంగ్రెస్ మోసపూరిత హామీలు, రైతుబంధు బంధు,రైతు బీమా, కళ్యాణ లక్ష్మి పేరిట తులం బంగారం,మహిళలకు 2500/ హామీలు, లగచర్ల ఘటన పై తొందర్లోనే కెసిఆర్,కేటీర్ గారి ఆదేశాల మేరకు భౌవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం.



## పెళ్లి బస్సులపై ఆర్టీసీ భారీ తగ్గింపు

నవంబర్ 17, ప్రభాతవార్త బాలసముద్రం :



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను అద్దెకు తీసుకునే వారికి ఆర్టీసీ భారీ తగ్గింపు ఇస్తుందని వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. పెళ్ళిళ్ళు, తీర్థయాత్రలు, దైవదర్శనాలకు ఆర్టీసీ అద్దెకు తీసుకున్న వారి కోసం నవంబర్ 15 నుండి 20 వరకు తగ్గించిందని తెలియజేశారు. కిలోమీటర్ ప్రకారం పల్లె వెలుగు బస్సు అద్దె ధర 68 నుండి 52 కు, ఎక్స్ప్రెస్ బస్సు 69 నుండి 62 కు, మరియు డీలక్స్ ధర 65 నుండి 57కు, సూపర్ లగ్జరీ ధర 65 నుండి 59 కు తగ్గించడం జరిగింది అన్నారు. అదేవిధంగా పల్లె వెలుగు బుక్ చేసుకున్న స్పెషల్ బస్సు కు 200 కిలోమీటర్ల కు గతంలో 16,750 అద్దె ఉండగా ప్రస్తుతం తగ్గించిన ధర ప్రకారం 12,220 మాత్రమే ఉంటుంది, మరియు 100 కిలోమీటర్లకు పిక్ మరియు డ్రాపింగ్ కూడా ధరలు తగ్గించడం జరిగింది. కావున పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకోవడానికి అసిస్టెంట్ మేనేజర్ సెల్ నెంబర్ 8500372694 లేదా 9059662555, 9849118696, 9959558557 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# బిర్సాముండా ఆశయాలను కొనసాగించాలి

### - ప్రొ.ఈసం నారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :



బిర్సా ముండా ఆశయాలను కొనసాగించాలని జంతుశాస్త్ర సీనియర్ అధ్యాపకులు, ప్రొఫెసర్ ఈసం నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిర్సా ముండా వంద వ జయంతి ఉత్సవాలలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఈనెల 15న ఆదివాసి జానజాతీయ గౌరవ దివాస్‌గా గుర్తించిందన్నారు. బిర్సా ముండా 15 నవంబర్, 1875లో జార్ఖండ్ రాష్ట్రంలోని ఆదివాసి కుటుంబంలో జన్మించారని, 9జూన్, 1900సంవత్సరంలో 25సంవత్సరాల వయసులో బ్రిటీష్ వారితో పోరాటం చేసి అమరుడై స్వాతంత్ర్య పోరాట యోధుడుగా నిలిచాడన్నారు. ఈరోజు దేశంలో అన్ని ఆదివాస రాష్ట్రాలైన బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. జానపద కళ్ళకారునిగా, ఆదివాసీల హక్కుల నేతగా బ్రిటీష్‌రాణి విక్టోరియా రాణి రాజ్యం అంతంకావాలని మన రాజ్యం రావాలని నినాదంతో బ్రిటీష్ వారి గుండెల్లో నిద్రించాదన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వారి పక్షాన నిలబడి ధరతి బాబాగా పేరు తెచ్చుకున్నారన్నారు. 1894లో బ్రిటీష్ వారి అటవీ చట్టాన్ని ఆదివాసులను క్రిస్టియన్ మతంలోకి మార్పును వ్యతిరేకించి భగవాన్‌గా పేరు తెచ్చుకున్నారని, వారి పోరాట ఫలితమే భారత రాజ్యాంగంలో 5వ 6వ షెడ్యూల్ పొందు పర్చబడ్డాయని, ఆదివాసి యువత వారి ఆశయాలను కొనసాగించాలని ప్రొఫెసర్ ఈసం నారాయణ కోరారు.

**ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభ వరంగల్ 19 తేదీన**

**విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమావేశం.**

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 17



రాయపర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 19న వరంగల్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభకి విచ్చేయుచున్న సందర్భంగా జన సమీకరణ నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామ పార్టీ సమావేశం నిర్వహించుకొని విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కేయూ ఇంటర్ యూనివర్శిటీ క్రాస్ కంట్రీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :

కేయూ ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. కర్ణాటక రాష్ట్రం మంగళూరులోని మంగుళూరు యూనివర్సిటీలో ఈనెల 19న జరిగే పోటీలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రారన ఆచార్య మల్లారెడ్డి అభినందనలు తెలియచేశారు.



# ప్రజా పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

### ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి

**.గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆదివారం నాడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి నవంబర్ 19న మంగళవారం నాడు హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు జరగనున్న ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలని మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ, గత సంవత్సరం డిసెంబర్ 7కి తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను అంతం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టి సంవత్సరం పూర్తవుతున్న శుభ సందర్భంగా నవంబర్ 14 2024 నుండి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు జరపాలని, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. అందులో భాగంగా నవంబర్ 19న హన్మకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది అని, ఈసభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. మంగళవారం రోజున హన్మకొండ సభకు భారీగా మహిళలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతీ మహిళను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే కాంక్షయతో సంవత్సర కాలంలో మహిళలకు అనేక పథకాలు రూపొందించడం జరిగింది అని ముఖ్యంగా డిసెంబర్ 9 న తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళకు ఉచిత బస్ ప్రయాణం, అలాగే గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డ్వాక్రా సంఘాలకు రుణాలు, ప్రతి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం ఇలా మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కావున ప్రతి మహిళ నవంబర్ 19 న జరిగే ఇందిరా మహిళా శక్తి సదస్సు ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో విరాజిల్లు తున్నా విద్య కుసుమాలు

### మొన్న పోలీస్ డిపార్ట్మెంట్..

### ఇప్పుడు గ్రూప్ 4 ఫలితాల్లో ఏజెన్సీలో యువత ప్రతిభ

### 8 మందికి పైగా ఉద్యోగాలు





**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** సర్వాపూర్ లో మొన్న ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాల్లో ములుగు మండలం సర్వాపూర్ శ్రీరామ్ నగర్ కు చెందిన జంగేటి ప్రణయ్ రాజ్ కు రెవిన్యూ డిపార్ట్మెంట్ లో మరియు పెగడపల్లి గ్రామానికి చెందిన పత్రీ వికాస్ కు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సంపాదించడం జరిగింది.. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడు తు పట్టు దలతో చదివి పోలీస్ డిపార్ట్మెంట్. మరియు గ్రూప్ 4 లో ఉద్యోగం సంపాదించడం అభినందని యమని అన్నారు. వీరి స్ఫూర్తితో ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థులు పట్టు దలతో చదివి ఉన్నతస్థాయి లోకి రావాలని అన్నారు. ఈ పది నెలల వ్యవధిలో ఏజెన్సీ లోని గ్రామాల్లో సుమారు 8 మందికి పైగా టీచర్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ గ్రూప్ 4 లో ఉద్యోగాలు సాధించడం వీరు అందరు సర్వాపూర్ లో ఉన్నా వాణి పబ్లిక్ పాఠశాల లో పూర్వ విద్యార్థులు కావడం అభినందనీయమనిరవి గౌడ్ అన్నారు.ఏజెన్సీ లో విరాజిల్లు తున్నా విద్య కుసుమాలు మొన్న పోలీస్ డిపార్ట్మెంట్. ఇప్పుడు గ్రూప్ 4 ఫలితాల్లో ఏజెన్సీలో యువత ప్రతిభ 8 మందికి పైగా ఉద్యోగాలు సర్వాపూర్ లో మొన్న ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాల్లో ములుగు మండలం సర్వాపూర్ శ్రీరామ్ నగర్ కు చెందిన జంగేటి ప్రణయ్ రాజ్ కు రెవిన్యూ డిపార్ట్మెంట్ లో మరియు పెగడపల్లి గ్రామానికి చెందిన పత్రీ వికాస్ కు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సంపాదించడం జరిగింది.. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడు తు పట్టు దలతో చదివి పోలీస్ డిపార్ట్మెంట్. మరియు గ్రూప్ 4 లో ఉద్యోగం సంపాదించడం అభినందని యమని అన్నారు.. వీరి స్ఫూర్తితో ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థులు పట్టు దలతో చదివి ఉన్నతస్థాయి లోకి రావాలని అన్నారు.. ఈ పది నెలల వ్యవధిలో ఏజెన్సీ లోని గ్రామాల్లో సుమారు 8 మందికి పైగా టీచర్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ గ్రూప్ 4 లో ఉద్యోగాలు సాధించడం వీరు అందరు ..సర్వాపూర్ లో ఉన్నా వాణి పబ్లిక్ పాఠశాల లో పూర్వ విద్యార్థులు కావడం అభినందనీయమనిరవి గౌడ్ అన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

### ప్రమాదంలోపసర గ్రామ నివాసి మృతి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ప్రమాదంలో పసర గ్రామానికి చెందిన మాదారపు వెంకటేశ్వర్లు మృతి చెందాడు. ఈ ప్రమాదం పసర 163 వ జాతీయ రహదారిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం జరిగింది. పసర గ్రామానికి చెందిన మాదారపు వెంకటేశ్వర్లు (55) అనే వ్యక్తి గత మూడు రోజుల నుంచి జ్వరం రావడంతో పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తన ద్విచక్రవాహనంపై ఆహస్పటల్ పరిధిలో హనుమకొండ నుంచి ఏటూరు నాగారం కు వెళ్తున్న కారు అతి వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న వెంకటేశ్వర్లు నడి రోడ్డు పడిపోయాడు. ప్రమాదంలో తలకు, శరీరంలో ఇతర భాగాలపై బలమైన గాయాలవడంతో, స్థానికుల సహాయంతో 108 లో ములుగు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా మృతి చెందాడు. మృతుడు పసర గ్రామంలో కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య దుర్గ, ఇద్దరుకుమార్లు, వాసు,బుజ్జి బాబుఉన్నారు. ఇతని మరణంతో కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి

# కరంట్ షాక్ తో మృతి చెందిన కొట్టెం పెద్ద సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్





**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** ములుగు మండలం సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నీ జెగ్గన్నగూడెం గ్రామానికి చెందిన కొట్టెం పెద్ద సమ్మయ్య శనివారం రోజు ఉదయం తన పొలానికి నీళ్లు పెట్టె క్రమంలో త్రి పేస్ కరంట్ వైరు కు తీగ తగిలిస్తుండగా ప్రమాద వశత్తు కరంట్ షాక్ గురై మృతి చెందడం జరిగింది.. కుటుంబ యజమాని లేకపోవడం తో ఆ కుటుంబం దిక్కు లేకుండా పోయిందని పేద రైతు అయినా సమ్మయ్య కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి ఆదు కోవాలని సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ జెగ్గన్నగూడెం సిపిఎం పార్టీ నాయకులు దబ్బాగట్ల శోభన్ ప్రభుత్వాన్ని కోరారు.

# ములుగు వార్త

## మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ

ములుగు జిల్లా ప్రభాత వార్త,



తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని కమిటీ హాలులో ఆదివారం రోజున ఉదయం 11గంటలకు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్ గోడపత్రిక ఆవిష్కరించడం జరిగినది. ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు, ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్, మత్స్య పారిశ్రామిక జిల్లా అధ్యక్షులు సాదు రఘు, ముదిరాజ్ మహాసభ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు చిటమట రఘు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 21న మత్స్యపారిశ్రామిక దశాబ్ది ఉత్సవాలు ములుగు జిల్లాలో ముదిరాజులు ప్రతి పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా తీసుకోని పోయి ముదిరాజ్ గుండెల్లో చైతన్యం రేపాలని, గ్రామ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయాలని అదేవిధంగా మండల కేంద్రాలలో ముదిరాజులందరూ కలిసి పెద్ద ఎత్తున జెండా ఎగురవేసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం విజయవంతం చేయాలని ముదిరాజ్ బంధువులకు, పెద్దలులకు ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు సానబోయిన వెంకట మల్లయ్య, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ స్వామి, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గండి కుమార్, మామిడాల అశోక్, సొసైటీ జిల్లా డైరెక్టర్ శంకర్, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు చేరాలు, మాజీ సర్పంచ్ సాదా యాదగిరి. రెడ్డి గణపతి, రేగుల రవి, సంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జంపన్న

### ములుగులో 4వ విడత ఉచిత కంటి శిబిరం

### భూక్య జంపన్న నాయక్ సేవలు అభినందనీయం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేశ్ రెడ్డి



**ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :** కళ్లు కనిపించని పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే భూక్య జంపన్న నాయక్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆదర్శంగా తీసుకొని ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు. కంగి శిబిరాన్ని నిర్వహించి నాలుగు నెలల కావస్తుందని, ప్రజల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తన జీవితం ఉన్నంత వరకు ప్రజలకు సేవా చేస్తూనే ఉంటానని పేదరికం నిర్మూలనకై ముందడుగు వేస్తానని ఆయన అన్నారు. కంటి ఆపరేషన్ కోసం 400 మందికి పరీక్షలు చేయగా 120 మంది ఎంపిక కావడం జరిగిందని ఆయన వివరించారు. ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో ప్రజల నుండి విశేష స్పందన రావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజలు, వృద్ధులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా కంటి ఆపరేషన్ కోసం 400 మందికి పరీక్షలు నిర్వహించగా 120 మంది ఎంపిక కావడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులు ఆటపాటలతోనే ఆరోగ్యంగా ఉంటారు

**వ్యాయామం జీవితంలో ప్రతి ఒక్కరికి ఆవసరం**

**ఊరట్టం ఆశ్రమ స్కూల్ విద్యార్థులు ఎదగాలి**

**కెఎస్ ఫౌండేషన్ సంస్థ ఉచితంగా క్రీడా సామాగ్రి పంపిణీ**



**తాడ్వాయి,నవంబర్ 17, ప్రభాతవార్త:** ఏజెన్సీలోని విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటపాటలతో ఆరోగ్యంగా ఎదగాలని ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. మండలంలోని ఊరట్టం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు హైదరాబాదుకు చెందిన సంస్థ సౌజన్యంతో రకరకాల క్రీడా సామాగ్రితో పాటు తినుబండారాలను కూడా పంపిణీ చేశారు. ఆట పాటలో ఊరట్టం బాలికలు వెనుకబడి పోకుండా ఉండేందుకు ఈ నిర్ణయంతో ముందుకు వచ్చామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణతో క్రీడల్లో రాణించాలని ఆకాక్షించారు. దీనికి అందరి ప్రోత్సాహం, కృషి ఉంటుందన్నారు. విద్యార్థులకు జీవితంలో వ్యాయాయం అవసరమని అన్నారు. పాఠశాల విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్కరికీ అవసరమని సూచించారు. కెఎస్ఎస్ సంస్థ చైర్మన్ కోల సంధీప్ తన తండ్రి ఆశయ సాధన కోసం ఉచిత సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రితో పాటు పౌష్టికాహారాన్ని కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం సోషల్ మీడియా ఇంచార్జి కావిరి అంజనరావు, బీఆర్ఎస్ తాడ్వాయి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫీక్, చరప రవీందర్, మైపతి అరుణ్, ముదురుకోల చందు, జనగాం కిరణ్, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ నాలడ్జి పుస్తకాల ప్రతిభనే జీవితాల్లో వెలుగులు

**పుస్తకాలు లేకనే చాలా మంది ప్రగతికి దూరం**

**విద్యార్థి దశలోనే జీకె పుస్తకాలు చదివి ఉత్నత శిఖరాలు చేరుకోవాలి**

**ఏజెన్సీ విద్యార్థులు క్రీడల్లోనే కాదు, విద్యలో కూడా ఎదగాలి**



***తాడ్వాయి,నవంబర్ 17, ప్రభాతవార్త:***

ఏజెన్సీ గ్రామాల్లోని విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు ప్రతిభనే జీవితాల్లో వెలుగులు నింపుతాయని, ఆ విషయాన్ని ముందు గ్రహించాలని తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు జికె పుస్తకాలను పంపిణీ చేశారు. పుస్తకాలు లేకనే చాలా మంది విద్యార్థులు, యువకులు ప్రగతికి దూరమమయ్యారని, ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి దశలోనే జీకె పుస్తకాలు చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులో ప్రతిభ, తెలివితేటలున్నాయి. వారి వెనుక ప్రోత్సాహం, పట్టుదల లేక పోవడం పాఠశాల పుస్తకాలు మాత్రమే చదవడం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందుబాటులో లేక కొనుక్కునేందుకు ఆర్థిక స్తోమత లేక వెనుకబడి పోతున్నారని అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన తాము ప్రజా సేవలో పోలీసులు ఒక అడుగు ముందుకు వేశామన్నారు. విద్యార్థలకు జికె పుస్తకాలు అందజేసినట్లయితే వారి తెలివితేటలకు పదును పెట్టిన వారిమవుతామని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతి బాటలో నడవాలనే ఆశలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చింత నారాయణ, సిబ్బంది సాంబయ్య, రవీందర్, వెంకట్, రమేష్, పూజారి రమేష్, ఆర్మీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాళోజీ కళా క్షేత్రం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సాంస్కృతిక రంగానికి మరింత ఒరవడిని తీసుకొస్తూ హనుమకొండలో నిర్మితమైన కాళోజీ కళాక్షేత్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ కళాక్షేత్రం 4.25 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 95 కోట్ల వ్యయంతో నిర్మితమైంది. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పర్యవేక్షణలో పూర్తి అయింది.ప్రధాన ఆకర్షణలుఈ కళాక్షేత్రం 1.77 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. ప్రధాన ఆడిటోరియంలో 1,127 మంది సీటింగ్ సామర్థ్యం . సెంట్రల్ ఏసీ..అత్యాధునిక ఆడియోవిజువల్ సిస్టమ్‌లతో ఇది సాంస్కృతిక కార్యక్రమాలు, థియేటర్ ప్రదర్శనలు, ఇతర కళారంగ కార్యక్రమాలకు అనువైన వేదికగా మారనుంది.చిన్న సాంస్కృతిక సమావేశాల కోసం ప్రత్యేకంగా నాలుగు మినీ హాళ్లు ఏర్పాటు చేశారు.ఆర్ట్ గ్యాలరీ: గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనశాల ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కాళోజీ నారాయణరావు ఫొటోలు, జ్ఞాపకాలు, పురస్కారాలు వంటి అంశాలు ఇందులో ప్రదర్శించబడతాయి. కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముందుగా కాళోజీ నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. అనంతరం కాళోజీ జీవితం కళాక్షేత్రం అభివృద్ధి పై చేసిన షార్ట్ ఫిల్మ్ ను వీక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేమ నరేందర్ రెడ్డి, అటవీ, పర్యావరణ మంత్రి శ్రీమతి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీలు పోరిక బాలరాం నాయక్, కడియం కావ్య, గత వరంగల్ జిల్లాల ఎమ్మెల్యేలు, మేయర్ గుండు సుధారాణి, కుడల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామరెడ్డి, సమాచార, ప్రజా సంబంధాల కమిషనర్ శ్రీ ఎస్. హరీష్, పంచాయతీ రాజ్ కమిషనర్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, సర్ప్ సి ఈ ఓ లు, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రవీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీ దబ్లు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తనాజీ వాకడే, కాళోజీ ట్రస్ట్ సభ్యులు పాల్గొననున్నారు. జిల్లా యంత్రాంగం ఈ ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది.

## కంఠ మహేశ్వర స్వామి వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

***చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త***

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణం, బోనాల మహోత్సవ వేడుకలల్లో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్ నివాసానికి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్ నివాసంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి బత్తుల విప్లవ్‌కుమార్-వాణి దంపతులు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, సందగళ్ల కిరణ్‌గౌడ్ తదితరులున్నారు.



# ఏటూరునాగారం వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని ఆదివారం గోవిందరావుపేట, పసర, బుస్సాపుర్, చల్వాయి మరియు కర్లపల్లి గ్రామాలకి చెందిన పది మంది దాతలు ముఖ్యమంత్రి సహాయ నిధికి నాలుగు లక్షల 25 వేల చెక్కులను లబ్ధిదారులకు మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిసరోజన 60000/రూపాయలు, భరత్ 60,000/రూపాయలు, ఎన్. సరస్వతి 37,500/, 23,500/ రూపాయలు పి. శ్రీజ 42000/ రూపాయలు, సర్దార్ సింగ్ 60,000/ రూపాయలు,ఎస్. మేఘన 23,500/రూపాయలు, అజీమున్నిస 40,000/ రూపాయలు,ఎస్తేర్ 55,000/ రూపాయలు, విజయ 7,000/రూపాయల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, గణపాక సుధాకర్, వెల్పుగొండ ప్రకాష్,చాపల ఉమాదేవి నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, సాంబయ్య, కణతల నాగేందర్ రావు, జెట్టి సోమయ్య, పులు గుజ్జు వెంకన్న,సూరపనేని సాయిబాబు, దేపాక కృష్ణ, జంపాల చంద్రశేఖర్, కాడబోయిన రవి,కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, ఏనుగు సునీత, వసంత, రామచంద్రపు వేంకటేశ్వర రావు, బద్దం లింగారెడ్డి, పంగ శ్రీను,పోరిక శాంత, మిరియాల యాదగిరి రెడ్డి, దామోదర్ రెడ్డి, చెరుకుల సురేష్, కాసర్ల రాంబాబు, బండమీది అశోక్, మోహన్ రెడ్డి, బిక్షపతి, సామ శ్రీను, మణి, తుమ్మల శివ, ఎండి. మాజిత, గోపిదాసు వజ్రమ్మ, పగడాల మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా ఉండాలి : ఐఎన్‌టియుసి

***సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 17 ప్రభాతవార్త***



కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐఎన్‌టియుసి ప్రతినిధులు పాటుపడాలని ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ అన్నారు. సర్వేల్, కడపగండితండాల్లో ఐఎన్‌టియుసి గ్రామశాఖల నూతన కమిటీలను ఆదివారం ఆయన ప్రకటించారు. సర్వేల్ అధ్యక్షునిగా కొలను మల్లేశం, కడపగండితండ అధ్యక్షునిగా కరంటోతు దంజ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు డౌల గణేష్, పుట్టపాక అధ్యక్షులు నడికుడి లింగయ్య, మండల కార్యదర్శి గోపరాజు మల్లేశం, సుక్క నర్సింహా, బాబా, అంజయ్య, రామకోటి, వాంకుడోతు నాను, రమావత్ భాస్కర్, బిచ్య, కరంటోతు నాను, సక్రి, ఉదావత్ లచ్మీ తదితరులున్నారు.

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పి

మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త: జిల్లాలో జరిగిన గ్రూప్-3 మొదటిరోజు పరీక్షలు సజావుగా జరిగినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. ఆదివారం పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో బస్టాండ, ఎఫ్‌ఆర్‌వో సెంటర్, రైల్వేస్టేషన్, నెహ్రూసెంటర్, తొర్రూర్ బస్టాండ్ సెంటర్లలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరీక్ష కేంద్రాలైన సోషల్ వెల్ఫేర్, తక్షశిలా, ఏకశిల, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలను సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అసాంఘిక శక్తులకు తావులేకుండా గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఇదేరీతిలో రెండవ రోజు కూడా పోలీస్ సిబ్బంది భద్రతా చర్యలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పి వెంట టౌన్ సీఐ దేవేందర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఆర్.ఐ అడ్మిన్ అనిల్ ఆధ్వర్యంలో జరిగిన బాంబ్‌స్క్వాడ్ తనిఖీల్లో టీం సభ్యులు అంజయ్య, రాజు, కృష్ణ, యాకయ్యలు ఉన్నారు.



## సర్వే వేగాన్ని పెంచి తప్పులు లేకుండా నమోదులు చేయాలి..

### సమాచార సేకరణ ఫారాలను పకడ్బందీగా భద్రపరచాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### సుభాష్‌కాలనీలో జరుగుతున్న సర్వేను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, ఎలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా ఖచ్చితంగా నమోదులు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న సమాచారం, నమోదు విధానాన్ని స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభినందించారు. సర్వే వేగాన్ని పెంచడంతో పాటు, తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. ఈసర్వేలో సేకరించిన డేటా నమోదులో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమాచార సేకరణ ఫారాలను పకడ్బందీగా భద్రపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సర్వే నోడల్ అధికారి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ వివక్షత

### అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లింపు

### ఊరుమన బడి బిల్లులు పెండింగు

నర్సింహులపేట, ప్రభాతవార్త: గత ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వ పాఠశాలలు కొన్ని శిథిలావస్థకు చేరగా..మరి కొన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేకుండా ఉన్నాయి. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన గత ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కొరకు ప్రైవేటుకు దీటుగా ఉండాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి అనే కార్యక్రమం ద్వారా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు, కరెంటు, కుర్చీలు, బల్లాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం మొదలైన పనులను చేపట్టింది. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు ఉండగా ఒక్కో మండలంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేయగా.. అందులో భాగంగానే నర్సింహులపేట మండలంలో 17 పాఠశాలలను ఎంపిక చేసింది.

**మన ఊరుమన బడి బిల్లులు బంధు.. అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లింపు**

సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పాఠశాలలను గుర్తించి విడతల వారీగా పనులను చేపట్టింది. ఆ పనులను కొంత మంది సర్పంచులు, కొంత మంది ఎస్ఎంసీ చైర్మన్ లు నిర్మాణ పనులు చేపట్టారు. కొన్ని పనులు పూర్తి చేశారు. కొన్ని పనులు చివరి నిర్మాణ దశలో ఉన్నాయి. ఈలోగా మధ్యలో ఎన్నికల కోడ్, ఎన్నికల నిర్వహణతో బిల్లుల చెల్లింపులో జాప్యం ఏర్పడింది. ఫలితాల అనంతరం ప్రభుత్వం మారింది. నూతన ప్రభుత్వం



ఏర్పడింది. ఈ లోగా పనులు పూర్తిచేసిన వాళ్ళు బిల్లుల కొరకు ఎదురుచూస్తున్నారు. కానీ ఏర్పడిన నూతన ప్రభుత్వం మాత్రం గత ప్రభుత్వ హాయంలో చేసిన పనుల బిల్లులు చెల్లింపు చేయకుండా..ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్మాణ పనులు చేపట్టి వెంటనే బిల్లులను చెల్లింపు చేసింది.

**అభివృద్ధి చేశాం.. అప్పుల పాలయ్యాం మూడావత్ శాంతి లోక్యాతండా మాజీ సర్పంచ్**

తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన తర్వాత మా పరిపాలన మాకే అని మురిసిపోయాం. అప్పులు తెచ్చి అభివృద్ధి చేశాం. కానీ చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల పాలయ్యాం. నూతన ప్రభుత్వం అయినా మా బాధలను గుర్తించి బిల్లులను మంజూరు చేయాలని కోరుతున్నాం.

## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : నవంబర్ 18వ తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇవ్వుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ప్రకటన ద్వారా తెలిపారు.

## అనుమతి లేని నిర్మాణాలు అక్రమమా సక్రమమా.?

### శిథిలావస్థలో ఉన్న భవనాలకు కొత్త రంగులా.?

### నగరంలో 80 ఏండ్ల కు పైబడిన పాత భవనాలు

### ప్రమాదవశాత్తు కూలిపోతే అపార ప్రాణ..ఆస్తి నష్టం

### పట్టించుకోని బల్దియా పెద్దలు..సంబంధిత అధికారులు

### నోటీసుల జారీ వరకే పరిమితమవుతున్న టౌన్ ప్లానింగ్

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కింద అభివృద్ధి చెందుతున్న మహానగరం.. టౌన్ ఉంది గాని అందుకు సరైన ప్లానింగ్ లేదని బల్దియా టౌన్ ప్లానింగ్ తో పాటు ఇంజనీరింగ్ విభాగాల పై బల్దియా లోనే కాకుండా స్థానికంగా చాలా రోజులుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం వరంగల్ నగరం అని చెప్పుకోవచ్చు. విస్తరణకు నోచుకోని ఇరుకైన ప్రధాన రహదారి రోడ్లు ఇరువైపులా ఫుట్ పాత్ తో పాటు సరైన డ్రైన్ నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం గమనార్హం.. దీంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో ఒకవైపు పేక మేడల్లా లెక్కకు మించిన భవనాలు నిర్మాణాలు పూర్తి చేసి వాటి పై అక్రమ అంతస్తులు పూర్తి అవుతున్న పట్టించుకునే అధికారులే లేరు. మరోవైపు స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హనుమకొండ కాజీపేట్ తోపాటు విలీన గ్రామాల్లో దాదాపు వేల సంఖ్యలో 80 ఏండ్ల కు పైబడిన పాత భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా ఈ పాత భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని భవనాలు వర్షానికి నాని ఎండకు ఎండి భవనాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన వరంగల్ నగరం లోని మండి బజార్.. చౌరస్తా.. స్టేషన్ రోడ్, దేశాయిపేట, డాక్టర్స్ కాలనీ, శివనగర్, చింతల్, కొత్త వాడ, గిర్మాజీపేట, కరీమాబాద్, ఉర్సు, కొత్తూరు ప్రాంతాల తోపాటు ముఖ్యంగా నగరం ప్రధాన రహదారి వెంట శిథిలావస్థకు చేరుకున్న భవనాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో మండి బజార్ చార్ బౌలి, రాత్రికి రాత్రి పాత



భవనాలు కుప్పకూలి కొంతమంది మరణించిన విషయం అందరికి తెలిసిందే. ప్రతి సంవత్సరం సంబంధిత అధికారులు పాత భవనాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయడం పరిపాటిగా జరుగుతుంది. యథావిధిగా నోటీసులు అందుకున్న పాత భవనాల యజమానులు వెంటనే స్థానిక కార్పొరేటర్లు, నాయకులను సంప్రదించి భవనాలను కూల్చి వేయకుండా ఉండేందుకు బల్దియా అధికారులతో స్థానిక నాయకులు కుమ్మక్కయి ముడుపులు చెల్లించిన యజమానులకు అట్టి పాత భవనాలకు మరమ్మత్తులు చేయించి కొత్త రంగులు ఎలా వేయాలో కలర్ఫుల్ సలహాలు ఇచ్చారని స్థానికంగా గుసగుసలు వినబడుతున్నాయి. కానీ ఈ భవనాలు ప్రమాదవశాత్తు కూలిపోతే ఊహించలేని ప్రాణ నష్టం.. ఆస్తి నష్టం వాటిల్లుతుందని ఇందుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? గతంలో జరిగిన ప్రమాదాలు మరోసారి జరుగకుండా నగర మేయర్.. కమిషనర్ చొరవ తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసి నగరంలోని పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న భవనాలను పూర్తిస్థాయిలో గుర్తించి యజమానులకు అవగాహన కల్పించి పూర్తి పాత భవనాల కూల్చివేతలు పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.



## ఇందిర మహిళా శక్తి మేళ ప్రారంభం

### వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరి, చేనేత వస్త్రాలు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు

### స్వశక్తి మహిళలకు అండగా నిలవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఇందిరా మహిళా శక్తి మేళాను జిల్లా మంత్రివర్యులు ప్రారంభించనున్నారని ఈ మేళాను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో కోరడం జరిగింది. ఈ మేళా లో వరంగల్, హన్మకొండ లతో పాటు పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు, వివిధ సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, ఇందులో చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, పసుపు మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరి వర్క్, కొబ్బరి, పల్లీలు, నువ్వులు, సన్ ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె వివాహమైనా, గృహప్రవేశమైనా అవసరమయ్యే ఐరేని, బోనాల కుండలు ఈ మేళాలో విక్రయించనున్నారని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సభ్యులచే తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందని, వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రజలందరూ ఈ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి, తద్వారా చేనేత పరిశ్రమను.. వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ కోరారు.

## కడియం పై తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తాం : కాంగ్రెస్



వేలేరు నవంబర్ 17 (ప్రభాతవార్త): కడియం శ్రీహరి పై తప్పుడు ఆరోపణలు చేస్తే తాటతీస్తామని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం రోజున విలేకర్ల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన కాకుండా కుటుంబ సభ్యుల పైన భూములు ఆక్రమించారని తప్పుడు ఆరోపణలు తో అవాకులు చేవాకులు చేస్తున్నారని మండిపడ్డారు. వేలేరు, ధర్మసాగర్ మండలాల మధ్య భూ సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులకు కడియం సూచించారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూమి కబ్జా చేశారని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఈ ఆరోపణలు ఖండిస్తుందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ నాయకులు నీచ రాజకీయాలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. తప్పుడు ఆరోపణ చేస్తే తాటతీస్తామని మండల కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులైన కత్తి సంపత్ బిల్లా యాదగిరి మల్లికార్జున్ రవీంద్ర యాదవ్ బోదల రాజిరెడ్డి వల్లపురెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## మురళి కృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ నగరం లోని ఎల్లంబజార్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేల్పుల ప్రతాప్ యాదవ్ కుమారుడు మురళి కృష్ణ యాదవ్ శనివారం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆదివారం మురళీకృష్ణ పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా డైరెక్టర్ మొడెం ప్రవీణ్ కుమార్, బిఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక మాస వనభోజనాలు

ఆల్ బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ (ఆ బోపా) పాల్గొన్నారు.



భీమదేవరపల్లి నవంబర్ 17 (ప్రభాతవార్త): భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివార లో బ్రాహ్మణ సోమశేఖర శర్మ ఆధ్వర్యంలో గోపూజ, మహాన్యాస రుద్రాభిషేకం, రాత్రి నారాయణ పూజ ఘనంగా అర్చక బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ బోపా అధ్యక్షుడు మోత్కూరి మనోహర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించి నిరంతరం ఏదో రూపంలో సమయం లేకుండా గడిపే కుటుంబాలకు వనభోజనాలు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో శివారాధన తప్పకుండా చేయాలని శైవపీఠ అధ్యక్షుడు విశ్వనాథం సూచించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ పివి మదన్మోహన్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ దూరం అవుతున్న తరుణంలో ఆబో పాకార్తిక వనభోజనాలు ఏర్పాటు చేసి పవిత్రమైన కార్తీక మాసం లో కుటుంబ సభ్యులను కలిపే వేదిక గా శ్రీకారం చుట్టడం వల్ల కుటుంబ వ్యవస్థ బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిపట్ల శ్రీనివాస్ ,చిట్టంపల్లి రవీందర్, జయప్రసాద్ సుధాకర్ రావు సుదర్శన్ రావు వెల్దండ రంగారావు లయన్ వెంకట్ శ్యాంసుందర్రావు రామలింగేశ్వరరావు ప్రశాంత్ ప్రవీణ్ శ్రీకాంత్ సుగుణాకర్ ఇందిరా దేవి పద్మావతి రాజకుమార్ తదితర ఆబోప సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా గొర్రె థామస్



ప్రభాత వార్త ఎల్కతుర్తి : మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బెజ్జంకి బాబు మండల అధ్యక్షులు ఆర్యన్ రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రఅధ్యక్షులు. ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా గొర్రె థామస్ ను ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించి వారు మాట్లాడుతూ థామస్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ అతని పనికి తగ్గ ఫలితం వచ్చిందని ఈ సందర్భంగా అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు తెలంగాణ అంబేద్కర్ సన్నఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరలు,రాష్ట్ర కార్యదర్శి తొందూరు ఎల్లయ్య, ,కండె సుధాకర్ జిల్లా కో కన్వీనర్ సాతురిరాజమౌళి, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు,ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గొర్రె థామస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీనియర్లను బట్టి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు

## కెప్టెన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్ మండల నాయకులు



ప్రభాత వార్త ఎల్కతుర్తి : మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీ అర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరగని పోరాటం చేసి కెసిఆర్ కు అండగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకుడు మన కెప్టెన్ సాబ్ నిండు నూరేళ్ల జీవించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మండల పార్టీ పక్షాన కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి న టిఆర్ఎస్ నాయకులు కెప్టెన్ తనయులు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ తో పాటు సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కదారి రాజు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గుండేటి సతీష్ హింగే భాస్కర్ సందేళ్ల నరేష్ మహిళా నాయకులు మేరీ భాగ్య కమల తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి మార్నేని పరామర్శ



ఐనవోలు,(ప్రభాతవార్త): మండలంలోని అంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర మల్లయ్య (104) ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సంఘటన స్థలానికి చేరుకొని మృ తుడి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.అనంతరం కుటుం బ సభ్యులను పరామర్శించి ఓదా ర్చారు.టెస్కాబ్ చైర్మన్ వెంట మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్ స్థానిక నాయకులు ఉన్నారు.

## గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజును ఏర్పాట్లపై మౌళిక వసతుల కల్పనల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. కాగా, మొదటిరోజు జరిగిన పరీక్షకు 5446మంది అభ్యర్థులకు గాను ఉదయం జరిగిన పరీక్షల్లో 3120మంది హాజరు కాగా, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 3107మంది హాజరయ్యారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గోపీరామ్, చీఫ్ సూపరింటెండెంట్ కనకరాజు, తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## నేటి ప్రజావాణి (గ్రీవెన్స్) రద్దు

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాఖడే

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: నవంబర్ 18 వ తేదీన (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆమె ఆ ప్రకటన లో కోరారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, నవంబరు 17 ప్రభాతవార్త :*




ఈనెల 19వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా, తెలంగాణకు దొరల పాలన విముక్తి అయ్యి ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించడంలో, ప్రజల ఆశయాలక అనుగుణంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, అందుకే ఈ ప్రభుత్వం ఏరనపడిన డిసెంబరు3న ప్రజా విజయోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. విజయోత్సవంలో భాగంగా ఈ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సేవా పథకాలలో మహిళలకు ఉచిత ఆర్‌టీసీ బస్సు ప్రయాణం సందర్భంగా ఇప్పటివరకు 1.10కోట్ల మంది మహిళలు లబ్ధిపొందారన్నారు. అలాగే రూ.500లకు వంటగ్యాస్ సిలిండర్, 25లక్షల కుటుంబాలకు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, 2లక్షల రతు రుణమాఫీ కింద 18వేలకోట్లు మాఫీ చేశామన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రజలకు ఏ హామీలు ఐతే ఇచ్చారో అవి పూర్తి చేసుకొని రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నారు చెప్పడానికే మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలవద్దకు వస్తున్నారని తెలిపారు. ఈనెల 19న మంగళవారం జరిగే ప్రజాసభలో వాటిని వివరిస్తారన్నారు. ప్రజా విజయోత్సవాలు ఈనెల 14నుంచి డిసెంబరు 9వరకు జరుగుతాయన్నారు. ఈ ప్రజా సభను విజయవంతం చేయాలని, జనగామ జిల్లానుంచి కార్యకర్తలు, నాయకులను ప్రజలను మహిళా నాయకురాలు, యూత్‌కాంగ్రెస్ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు రావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డా.రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట, బచ్చన్నపేట మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బాలవ్రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, మైనార్టీసెల్ అధ్యక్షులు జాఫర్ షరీఫ్, జమాల్ షరీఫ్, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, వంగాల మల్లారెడ్డి, ఎస్సీసెల్ స్టేట్‌సెక్రటరీ మిద్దెపాక సిద్దులు, భాస్కర్, గొలుసుల దుర్గేష్, మల్లారెడ్డి, మోటె శ్రీనివాస్, బాలరాజు, కుమార్, కృష్ణ, సక్కుబాయి, ప్రవీన్, సంజీవరెడ్డి, సోమయ్య, స్టాలిన్, పర్వతాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారంటీలు పెద్దమోసం

## -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్

*రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :*



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీజేపీరాష్ట్రకార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అని చెప్పి మోసం చేసి గద్దెనెక్కడం జరిగిందని, ఒక్క గ్యారంటీ కూడా తీర్చలేని స్థితిలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఉందని, రైతుల రుణమాఫీ వందశాతం పూర్తి చేయాలన్నారు. రైతులు పండించిన పంట సేకరించడంలో పూర్తిగా కాంగ్రెస్‌ప్రభుత్వం విఫలమైందన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2028సంవత్సరంలో బజీఏపీ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, విద్య, వైద్యరంగంలో అనేకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయలేక పోతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధికసీట్లు గెల్చుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్‌ప్రసాద్, యామంకి కొమురెల్లి, యువమోర్చ జిల్లా కార్యదర్శి బోళ్ల అఖిల్, దళిత మోర్చ మండల అధ్యక్షుడు ఉడుగుల మహేష్, వీరోజీ, సుబ్బారెడ్డి, సంపత్, చంద్రమౌళి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుపై ఎలుగుబంటి దాడి

*పాలకుర్తి, నవంబరు 17 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామశివారు రేగులగడ్డకు చెందిన రైతు ముస్కు నారాయణ ఆదివారం తెల్లవారుజామున తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లుతున్న సమయంలో ఎలుగుబంటి ఒక్కసారిగా దాడిచేయడంతో తలపై భాగంలో తీవ్రంగా గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో వెంటనే ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎలుగుబంటి చుట్టుపక్కల గ్రామాల పరిసరాలలో గత కొద్దిరోజులుగా తిరుగుతుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు నిఘా పెట్టి ఎలుగుబంటిని బంధించాలని ఈసందర్భంగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

*బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :*



బీజేపీ పార్టీ సభ్యత్వనమోదును వేగవంతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో అన్నిగ్రామాలలో మనపార్టీ నుంచి అభ్యర్థులు పోటీ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మన కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఏ ఒకనకదానిని అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. రాబోయే జమిలి ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా అధికారంలోకి రాబోతున్నామని, ప్రతీ గ్రామంలో క్రియాశీల సభ్యత్వాలను పెంచాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు పెండెం నాగేష్, బీజెవైఎం మండల ఉపాధ్యక్షులు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు రమేష్, రాంబాబు, శ్రీను, మల్లేశం, భాస్కర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి

*పాలకుర్తి, నవంబరు 17 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ యువజన నాయకుడు దయ్యాల అనిల్-కవిత వివాహం సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, మల్లంపల్లి బీఆర్ఎస్‌గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, నాయకులు బానోతు మహేందర్‌నాయక్, లకావత్ నాగరాజు, ఎడవెల్లి రమేష్, మల్లేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# నునావత్ రాజశేఖర్‌కు డాక్టరేట్

*పాలకుర్తి, నవంబరు 17 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామానికి నునావత్‌రాజు-లలిత దంపతుల కుమారుడు నునావత్ రాజశేఖర్ డెవలప్మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ అనలైటికల్ మెతడ్స్ ఫర్ ది క్వాంటిఫికేషన్ ఆఫ్ సింథటిక్ అనలాగ్స్ విజ్.. ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ ఇన్ హెర్బల్ ఫార్ములేషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మైసూరు, ఫార్మసూటికల్ అనాలసిస్ విభాగంలో డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. జెఎస్ఎస్ కళాశాలలోని ప్రొ.డా.కృష్ణవేణి నాగప్పన్ ఆధ్వర్యంలో సీనియర్ రీసెర్చ్ ఫెలోగా ఆయన తన పరిశోధనలు చేశారు. హెర్బల్ అండ్ డైటరీ ప్రొడక్ట్స్ కల్తీలో వాడబడే హానికారక రసాయనాలను గుర్తించే విధానం, వాటి మోతాదును కనుగొనే విధానాన్ని రాజశేఖర్ అభివృద్ధి చేశారు. రాజశేఖర్ వ్రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందినందుకు రాజశేఖర్‌ను గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

# హత్యకేసులో నిందితుడు అరెస్టు

*రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :*

హత్యకేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లుఎస్ఐ దూదిమెట్ల నరేష్‌యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికిచెందిన పర్వత మహేందర్ అదే గ్రామానికి చెందిన గంపల పరశురాములును ఈనెల 14న అర్ధరాత్రి కత్తితో దాడిచేసి అతికిరాతకంగా హత్యచేశాడు. ఈ మేరకు మృతుడి భార్య సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి మండల అధ్యక్షుడి రాజీనామా

*రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ తన అధ్యక్ష పదవితో పాటు కాంగ్రెస్‌పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికోసం పనిచేశానని, ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కడియం శ్రీహరి తన అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీనియర్లకు పార్టీలో సముచిత స్థానం ఇవ్వడంలేదని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. తాను ఏ పార్టీలో పనిచేస్తానో త్వరలోనే తన అభిప్రాయాన్ని పాత్రికేయుల సమక్షంలో తెలుపుతానని ఆయన తెలిపారు

# ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు

నెక్కొండ, నవంబర్ 17, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం నెక్కొండ ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెక్కొండ ప్రజల చిరకాల వాంచైన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపించింది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనే విషయాన్ని ప్రజలందరికి తెలుసు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ బిఆర్ఎస్ నాయకులు ఒకరు బియ్యం దొంగ మరొకరు సీఎంఆర్ఎఫ్ చెక్కుల దొంగ మరొకరు పూటకో పార్టీ మార్చే రాజకీయ వ్యభిచారి ఇలాంటి మీరు మా నాయకుడిని గాని మా ప్రభుత్వాన్ని గాని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. భుక్కిన బియ్యాన్ని వడ్డీతో సహా కక్కిస్తాం ఫ్రోటో కాల్ విషయానికొస్తే మొదటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఓడిపోయిన పెద్ది సుదర్శన్‌రెడ్డి ఏ హోదాలో ప్రారంభోత్సవాలు చేశారు చెప్పాలన్నారు. అదేవిధంగా మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఏ అర్హతతో నెక్కొండ మండలంలో ప్రారంభోత్సవాలు చేశారో చెప్పాలన్నారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో మాజీ మంత్రి హరీష్‌రావు నెక్కొండను దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలిచి పది నెలల్లో అమీన్‌పేట నుండి నెక్కొండ రైల్వే స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్, ఫోర్‌లైన్ రోడ్డు మంజూరి చేశారన్నారు. అదేవిధంగా చంద్రుగొండ క్రాస్ రోడ్డు నుండి ఎల్గూరు వరకు డబుల్ రోడ్డు మంజూరి చేయించిన ఘనత దొంతి మాధవరెడ్డిదన్నారు. నెక్కొండ ఊర చెరువు నుండి పత్తిపాక నుండి సాయిరెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరి చేయించారన్నారు. ఇన్ని అభివృద్ధి పనులు మంజూరి చేయించిన మా ఎమెమ్లుఏ్య అయినా ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు ఇంకా టైం ఉంది మీరు పది సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామరావు, శిరీష, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, రామారపు రాము, ఎండి అన్వర్‌పాషా, బక్కి నరేష్, తంశెట్టి సాంబయ్య, ముద్దబోయిన శ్రీకాంత్, అశోక్, అమిద్, బొల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మండల పూజలో మహాఅన్నదానం

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణంలో వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహిత కీశే. శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధశంకర్‌గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహాఅన్నదానంలో దాతలుగా చెన్నూరు చంద్రమౌళి సుమతి కూతురు పెళ్లి సందర్భంగా లక్ష్మిప్రసన్న లక్ష్మణ్ కొనుగోతు బాలకృష్ణ సంధ్యారాణి తేజస్విని సాన్విక్‌లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులై పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాన్నదానం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధశంకర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మినారాయణ, రాజశేఖర్, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజులతో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు గుమస్తా, దేశి రాము, శ్రీదర్ మర్రి రాజు, మాలదార స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోటే సమస్యలు పరిష్కారం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య**

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను మొగులోజు శారద, పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ము గాస్తుందన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాది పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో విఫలమైందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, బిల్లా భూపాల్‌రెడ్డి, ఏనుగుతల నరేష్, మం ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్, కుక్కల సదయ్య, జన్ను రమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్ధన్‌రెడ్డి, పెరుమాళ్ల అమరేందర్‌రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింతకింది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 2005-2006 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 30మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుళ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ముందుగా చదువు చెప్పిన గురువులు మధుసుదన్, అరుణకుమారి, మాధవి, సారంగపాణి, రవీందర్‌రెడ్డి, యాకయ్య, సమ్మిరెడ్డి, సతీష్‌కుమార్‌నలు శాలువాలు, మెమోంటోలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. 19 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని అప్యాయంగా పలకరించుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒకసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో విద్యార్థులు స్థిరపడ్డారు. ఈ సందర్భంగా మామునూరి విఘ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని సంఖ్యను పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సోడ రంజిత్, సంకటి నరేష్, మల్లేష్, గణేష్, విజేందర్, సుమన్, మయ్య అనిల్, అనురాధ, దేవి, మమత, సృజన, రాధిక, లావణ్య, భవాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని మేపా సంఘం బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన మేపా కమిటీ సభ్యులు కొక్కు నరసింహస్వామి తల్లి కొక్కు సమ్మక్క ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మేపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం దశదిన కర్మ సందర్భంగా హాజరై సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి అనంతరం మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మెపా కమిటీ సభ్యులు కొక్కు సుమన్, రామకృష్ణ, కొక్కు లింగయ్య, కొక్కు మొగిళి, సంతోషన, సారంగం, సాంబయ్య, ఎంబాడి వెంకటయ్య, ఎంబాడి కుమారస్వామి, ఎదరబోయిన సాంబయ్యలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## 19న వరంగల్ రానున్న ముఖ్యమంత్రి

**-విజయోత్సవ సభకు పదివేల**

**మందితో తరళిరావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే**

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ఈ నెల 19న వరంగల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని ఆ సభకు పదివేల మంది కార్మికులు, నాయకులు నర్సంపేట నియోజకవర్గం నుండి తరళివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ముఖ్యకర్తలతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఆరు మండలాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



సివిల్ సప్లస్ హమాలీల పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం సివిల్ సప్లేస్ గోదాం ప్రాంగణం యందు హమాలి కార్మికుల రేట్ల పెంపుపై జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్ల ఒప్పందం అయ్యి తొమ్మిది నెలలు అయినా రేట్ల ఒప్పందం చేయక కార్మికులను శ్రమ దోపిడికి గురిచేస్తుంది జేఏసీ ఆధ్వర్యంలో కమీషనర్ ముందు అక్టోబర్ 3- 2024 నూతన రేట్ల ఒప్పందం చేసుకోవడం జరిగింది క్వింటాకు 29, బోనస్ 7500 సీట్ బాక్స్ 900 బట్టల కుట్టుకూలీ 1600 హమాలీలకు ఇన్సూరెన్స్ వర్తింపచేయడం జరిగిందని ఇప్పటి వరకు జీవోను విడుదల చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఈ నెల 30 నవంబర్ వరకు జీవో విడుదల చేయని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల పాయింట్ల దగ్గర గతంలో మాదిరిగానే సమ్మెకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. రైతుల ధాన్యం విక్రయాలకు వచ్చే ముందు తాలు, చెత్త, రాళ్లే లేకుండా పరిశుభ్రం చేయాలని



సూచించారు. వచ్చే ముందు పరిశీలన చేస్తే తక్షణమే కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద విద్యుతన సౌకర్యం, మంచినీరు వంటి కనీస మౌళిక వసతులు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ఓపిఎంఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. టార్ఫిలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు ముందస్తు సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. ట్యాగింగన చేసిన మిల్లులకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్ఓ శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పి సంపత్ రావు, సిఐ మల్లేష్, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, కొనుగోలు కేంద్రం సిఈఓ సురేష్, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ఒద్దులపల్లి, గణపురం, మైలారం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం తగిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ అవిరినేని సంపత్ రావు, సిఐ దగ్గు మల్లేష్, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల ఫీజు 28 వరకు గడువు పొడిగింపు

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త.

మార్చి2025 లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ / సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 28వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 10వ తేదీ వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 19వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 30వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించవలెనని వారు తెలిపారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అధనంగా కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ గారు ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయగలరని అన్నారు. పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3526 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. తొలుత ప్రకటించిన గడువు ఈనెల 18వ తేదీతో ముగియనుంది.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి,ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి రేనుకుంట్ల ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఇప్పటికి ఇప్పటికే విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యా రంగానికి బడ్జెట్ లో 15 నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం ఏడు శాతమే కేటాయించడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. అదేవిధంగా జయశంకర్ జిల్లా లో ఉన్న యూనివర్సిటీ పీజీ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని, బీసీ గర్ల్స్ మరియు బాయ్స్ హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. యుఆర్ఎస్ పాఠశాల కు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ బాయ్స్ కళాశాల హాస్టల్ కు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రాన్ని వదిలి మైలారం గుట్టల వద్ద ఎడ్యుకేషన్ హబ్ చేయడం సరికాదన్నారు. గురుకులలైన,మోడల్ స్కూల్ అయినా ఇతర కళాశాలలైన జిల్లా కేంద్రంలోనే ఉండేలా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ పోతుల పవన్, లక్ష్మణ్, చల్లూరి రక్షిత, రాజుల శివ, రేణిగుంట్ల రాజు, నవీన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కంటి ఆపరేషన్ల కోసం వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17 :

ఈనెల 18న మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి నందు ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన కంటి శుక్లాలతో బాధపడుతున్నవారు కంటి ఆపరేషన్లు చేయించుకునేందుకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న ఉచిత కంటి ఆపరేషన్లు సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆస్పత్రి నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆపరేషన్లకు సెలెక్ట్ అయిన వారిని భద్రాచలం రెడ్‌క్రాస్ సొసైటీ వారు భద్రాచలం నుంచి సికింద్రాబాద్ వరకు తీసుకెళ్లేందుకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు అవసరమగువారు ఈనెల 17న కంటి పరీక్షలు చేయించుకొని తమ పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్ట

## మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మడి బాగిర్థి పెట్ట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని గ్రామంలో నూతనంగా నిర్మించారు. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిష్టతో ఎల్లమ్మకు ఉపవాసాలు ఉండి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ తో పాటు, జమదాగ్ని, కంట మహేశ్వర స్వామి, ఎర్రమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ఠ అపన మహోత్సవ అనంతరం జోగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో గ్రామస్తులంతా బంధుమిత్రులతో కలిసి పాల్గొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యారు. ఎల్లమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆల్దయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల నాయకుడు పెండేల ఉపేందర్, గౌడ కులస్తులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగిర్తీపేట ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రాములు, ఉపాధ్యక్షుడు శ్రీపతి భిక్షపతి, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సభ్యులు మాటూరి తిరుపతి, మెరుగు బాపు, బోనగని తిరుపతి, శ్రీపతి రాజు, మెరుగు రజినీకాంత్,జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమండ్ల తిరుపతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సంతోష్,కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం వెంకటస్వామి, సాబిర్ అలీ,పెండెల ఉపేందర్, గౌడ కులస్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితు కుటుంబాలకు ఆపన్న హస్తం

ప్రభాతవార్త పినపాక, నవంబర్ 17.



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన గుమాసు శీను, చిట్టీమల్ల వినోద్, ఇటీవల అనారోగ్యానికి గురై కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక గ్రామ యువత,గ్రామ పెద్దలు స్పందించి ఊరికోసం మేముసైతం నుంచి తమవంతు సహాయంగా బాధితులకు చేయూతనందించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి తదుపరి చికిత్స చేయించుకునే సందర్భంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న పలువురు యువకులు,గ్రామ పెద్దలు బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి వారి తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమకు ఆర్థిక సహాయం అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలిన పూర్ణచంద్రరావు, గుదిగొండ రామకృష్ణ,జాడి రాములు,చందా వర ప్రసాద్,తాతినేని గోపిక్రిష్ణ,కొమరం సాయిరాం దోర,వాడ సాంబ,నల్ల జంపన్న,గుమసు కృష్ణ, అరవింద్, కోడిరెక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంల సమస్యల పరిష్కారంకై కృషిచేస్తా

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



మహబూబాబాద్ రూరల్,నవంబర్17,(ప్రభాతవార్త): జిహెచ్ఎంల సమస్యల పరిష్కారానికై కృషిచేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల కౌన్సిల్ సమావేశానికి హాజరై వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అనేకమంది పేద విద్యార్థులు చదువుతున్నారని వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ప్రతి మండలానికి ఎంఈవోను నియమించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఒక ఉపవిద్యాధికారి ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషిచేస్తానన్నారు. ఇటీవల రాష్ట్రంలో 11వేల ఉపాధ్యాయుల పోస్టుల నియామకం చేపట్టి అన్నమాట నిలబెట్టుకున్నామన్నారు. జిహెచ్ఎం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్లో మధ్యాహ్న భోజనం సంబంధిత పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఏజెన్సీల ద్వారా మాత్రమే మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంఎల్‌కు సర్వీస్ రూల్స్ వర్తింపజేసి ప్రమోషన్ ఇప్పించాలని కోరారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎంఈవోలుగా బాధ్యతలు స్వీకరించిన వారిని ఎమ్మెల్యే సన్మానించారు. ఇస్లావత్ లచ్చిరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల శ్రీరాములు, తుమ్మ వెంకటేశ్వర్లు, సమ్మె వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, అనితదేవి, పూల్‌చంద్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కురవి,నవంబర్17,(ప్రభాతవార్త):



మండలంలోని ఎలుకచెట్టుతండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తేజావత్ అమిరిబాయి తల్లి భూక్య ద్వాలి ఇటీవల అనారోగ్యంతో మరణించగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన గాలి మోజేష్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట బజ్జూరి పిచ్చిరెడ్డి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, తోట లాలయ్య, రవినాయక్, శ్రీను, వీరన్న, భాస్కర్, బిక్షం, రాజు, కుమార్, లింగన్న తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలి



మరిపెడ,నవంబర్17,(ప్రభాతవార్త): మున్సిపాలిటి అభివృద్ధికి ప్రజలు సహకరించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ మున్సిపాటిటి కి సకాలంలో ఇంటి, నల్లా, వృత్తివ్యాపారా లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించాలన్నారు. మున్సిపాలిటి పరిధిలో అక్రమ నల్లాలు ఏర్పాటు చేసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా శ్రీరామ విలాస్ రోడ్డు విస్తరణకు వీధి ప్రజలు సహకరించాలని తెలిపారు. అందరి సహకారంతోనే రోడ్డు విస్తరణ సాధ్యమవుతుందన్నారు. రోడ్డు విస్తరణ కాగానే సీసీరోడ్డు మంజూరు చేస్తామన్నారు.

## వరికొయ్యల దహనంతో భూసారానికి ముప్పు

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్17,(ప్రభాతవార్త):



రైతులు పంట అవశేషాలైన వరికొయ్యలను కాల్చివేయడం ద్వారా భూసారానికి ముప్పు వాటిల్లుతుందని మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాధాపురం గ్రామం తూర్పుతండాలో రైతులతో మాట్లాడారు. వరికొయ్యలు కాల్చేయడం ద్వారా పర్యావరణానికి హానితో పాటు భూమిలో ఉండే సహజమైన పోషకాలు, సూక్ష్మజీవులు నశిస్తున్నాయన్నారు. భూమిలో ఉండే నత్రజని, పాస్పరస్ వంటి పోషకాలు తగ్గుతాయన్నారు. వరికొయ్యలు కాల్చడం ద్వారా పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మరణిస్తున్నాయని భూమి క్రమంగా సారవంతాన్ని కోల్పోయి భవిష్యత్తులో వేసే పంటలు దెబ్బతిని దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ధరావత్ బాలు, శంకర్, రవికుమార్, భీంలా, చక్ర తదితరులు పాల్గొన్నారు.

## లాలా లజపతిరాయ్ 96వ జయంతి వేడుకలు



మహబూబాబాద్ టౌన్,నవంబర్17,(ప్రభాతవార్త): స్వతంత్ర్య సమరయోదులు పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ 96వ జయంతి వేడుకలను ఆదివారం నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజి సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో లజపతిరాయ్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, శోభన్‌బాబు, శ్రీనివాస్, రవికుమార్, హరికృష్ణ, రవి, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,నవంబర్17,(ప్రభాతవార్త):



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం బయ్యారంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఇప్పటికే రెండు లక్షల రైతురుణమాఫీ చేశామని అన్నారు. సన్నవరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, ఎవరు కూడా అధైర్య పడొద్దని ఇందిరమ్మ రాజ్యంలో అందరికి ఫలాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి రాంజి, ఇల్లందు మార్కెట్ వైస్‌చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీనివాస్, నాగమణి, సీతారాంరెడ్డి, వెంకటపతి, నాగేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేయని తప్పుకు నా భర్తను కేసులో ఇరికించారు

**-తప్పుచేసినట్లు రుజువైతే శిక్షించండి**

బయ్యారం,నవంబర్17,(ప్రభాతవార్త):



బయ్యారం మండలంలో కుక్కమూడి సురేష్ ఈ నెల 14న గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనలో మృతికి కారణంగా చూపుతూ పల్లెపొంగు ఉపేందర్‌ను బాధితు నిగా చిత్రీకరించడంపై అతని బార్య సుజాత ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ చేయని తప్పుకు నా భర్తను బలిపశువును చేశారని బోరున విలపించారు. మృతునికి, నా భర్తకు ఆర్థిక లావాదేవీల్లో అతని వద్ద డబ్బులు తీసుకొని అనివార్య కారణాలతో డబ్బులు తిరిగి చెల్లించడంలో కొంత జాప్యం జరిగిందని రెండు నెలల క్రితం అతని వద్ద తీసుకున్న రూ.60వేలు తిరిగి ఇచ్చామన్నారు. మృతునికి, వారి కుటుంబ సభ్యులకు తాము ఎన్నడూ ఫోన్‌చేసి బేదిరించలేదని అన్నారు. గత రెండు నెలల నుండి నా భర్త ఫోన్ కాల్‌లిస్ట్ చెక్ చేయాలని బేదిరింపులకు పాల్పడినట్లు రుజువైతే శిక్ష విధించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అసలైన దోషులను చట్టముందు నిలబెట్టాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు చనిపోయే ముందు కొంతమంది మాపై కక్షతో బలవంతంగా అతనితో మా ఆయన పేరు చెప్పించి కేసులో ఇరికించారని ఆమె ఆరోపించారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఉపన్యాసం అనేది చక్కటి కళ

**-కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు**

మహబూబాబాద్ టౌన్,నవంబర్17,(ప్రభాతవార్త):



ఉపన్యాసం అనేది చక్కటి కళ అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వురే గురునాధరావు అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం పుస్తక పఠనం ప్రయోజనాలు అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంతో ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని మంచి ఉపన్యాసకులు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరు భయాన్ని విడనాడి వివిధ అంశాలపై ఉపన్యాసం ఇవ్వాలని తద్వారా స్టేజిమీద భయం పోయి మంచి ఉపన్యాసకులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జి.విజేందర్, సి.హెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, భాస్కర్, ప్రశాంత్, అనుప్, విజ్ఞాన్, పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపు గ్రామప్రజలకు అందుబాటులో ఉండాలి

గార్ల, నవంబర్17 (ప్రభాతవార్త): రేషన్‌కార్డు దారులకు రేషన్ బియ్యం అందించే షాపు అందుబాటులో ఉంచాలని బుద్దారం గ్రామపంచాయితీ ప్రజలు మండల సంబంధిత అధికారులను కోరుతున్నారు. గత 41సంవత్సరాలుగా బుద్దారం గ్రామంలో సంబంధిత రేషన్ డీలర్ గ్రామంలోనే గ్రామ రేషన్‌కార్డుదారులకు రేషన్‌షాపు అందుబాటులో ఉంచి రేషన్ బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రేషన్‌షాపును డోర్నకల్ పరిసర ప్రాంతంలోని రైల్వేగేటు సమీపంలోకి మార్చడం జరిగిందని, ఇది గ్రామప్రజలకు అందుబాటు లేదని రేషన్ కోసం గ్రామం నుండి ఊరుదాటి దూరం నడవాల్సి ఉంటుందని ముసలి, ముతక రేషన్ బియ్యం కోసం అంతదూరం నడవలేక పోవడమే కాక తీసుకున్న రేషన్ బియ్యాన్ని ఇంటివద్దకు బరువుతో నడవలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల ఇబ్బందులను ఆలోకించి రేషన్‌కార్డులకు అందుబాటులోకి రేషన్‌షాపును యదాస్థానంలో నుండి అందించేవిధంగా చర్యలు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# ఆటోవాలాల కష్టాలు తీరేదెన్నడూ...!

### గిరాకీ లేక రోడ్డున పడ్డ ఆటోవాలాలు
### ఒకరు ఉరివేసుకొని, ఒకరు గుండెపోటుతో మృతి.
### కాంగ్రెస్ ఇస్తానన్న రూ.12వేల సాయం ఏది?

బోనకల్: ప్రభాతవార్త.

ఆటోడ్రైవర్లపై దెబ్బ మీద దెబ్బ పడుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచి ఆటోవాలాల బతుకు దీనస్థితిలోకి వెళ్లిపోయింది. మహిళలకు ఉచిత బస్సు స్కీం ప్రవేశపెట్ట డంతో ఆటోల చక్రాలకు బంధనాలు పడ్డాయి. గిరాకీ లేక రోడ్డునప డ్డారు. ఓ వైపు ఇంటి కిరాయిలు.. మరోవైపు వైపు నిత్యవసర వస్తువులు ఆకాశనంటుతున్నాయి. బతకడం కోసం నానాయాతన పడుతున్న ఆటో కార్మికులు.. ఉపాధి లేక తల్లడిల్లుతున్నారు. బండి ఈఎంఐలు చెల్లించడమే గగనంగా మారింది. ఒకరు ఉరివేసుకొని..ఒకరు గుండెపోటుతో మృతి... మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు అమరబోయిన ధనమూర్తి(33) ఆటోపై పదేళ్లుగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల ఆటో ఈఎంఐలు కట్ట లేక, ఆర్థిక ఇబ్బందులు తాళ్లలేక ఉరి వేసుకొని మృతి



చెందాడు. ధన మూర్తికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చిరునోముల గ్రామానికి చెందిన వేమ గురుమూర్తి(35) పదేళ్లుగా ఆటో డ్రైవ ర్ గా జీవనం కొనసాగిస్తూ, భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడి పోషణ చూసుకునేవాడు. ఆటోపై వచ్చే అంతంత మాత్రం ఆదాయంతో కుటుంబ పోషణ భారమై, నిత్యం మనోవేదనకు గురయ్యేవాడు. సొంత గ్రామం నుండి ఖమ్మంకు సామాన్ల తరలించి దించే సమయంలో ఒక్క సారిగా గుండెలో నొప్పి వస్తుందని కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలా వేర్వేరు గ్రామాలకు చెందిన ఆటోకార్మికులు ఆటోగి రాకీ లేక ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల మృతి చెందారు. దీంతో ఇరు కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ప్రభుత్వం ఆదుకోవాలని ఇరు కుటుంబ బాలు వేడుకుంటున్నాయి. కుటుంబ పోషణ భారంగా మారింది. షేక్ మస్తాన్, ఆటో కార్మికుడు, బోనకల్. ఆటో కార్మికులకు రోజువారి ఆదాయం రోజు రోజుకూ తగ్గుతోంది. నిత్యవసర వస్తువుల





ధరలు పెరిగాయి. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. మండలంలో ఇటీవల మృతిచెందిన ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి. ఆ కుటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆర్థిక భరోసా కల్పించాలి. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.36 వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలి. చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఆటో కార్మికుడు, ముష్టికుంట్ల. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటోకార్మి కుల జీవితాలు దుర్భరంగా మారాయి. ఆటో వృత్తిని వదులుకోలేక మరో వృత్తి చేతకాక ఈ వృత్తిలో కొనసాగుతున్నాం. ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సరిపడ ఆదాయం అందక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. ఇందిరమ్మ ఇళ్లలో ఆటో కార్మికులకు ప్రాధాన్యత కల్పించి, ఇళ్లను మంజూరు చేయాలి.

## మహిళ అఘోరి ఆశీర్వాదం తీసుకున్న మల్లు నందిని

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త



తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలలో సంచరిస్తూ ఆలయాలను సందర్శిస్తూ వస్తున్న మహిళ అఘోరి ఆదివారం మధిర పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైంది. కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఆసుపత్రి భవనానికి నిర్వహిస్తున్న పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అఘోరి కి స్వాగతం పలికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి అవ్వ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమానికి అఘోరి వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న పట్టణానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున నిర్మాణ భవన ప్రాంగణానికి చేరుకున్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల వనసమారాధన



ఎర్రుపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త:

మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జమలాపురం తోటలో వనసమారాధన ఘనంగా నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు, వనమా సూరి, చారుగుండ్ల నర్సింహమూర్తి హాజరయ్యారు. వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఆతర్వాత ఆర్యవైశ్యులంతా సామూహిక వనభోజనాలు చేశారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు దూపకుంట్ల వెంకట అప్పారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు దొడ్డా అశోక్, మండల ఆర్యవైశ్య కార్యదర్శి మునగలూరి మురళీధర్‌రావు పాల్గొన్నారు. కేతేపల్లి ఫణికుమార్ ఈ వనభోజనాలకు వితరణ చేశారు. తోటను ఉచితంగా ఇచ్చిన వాసిరెడ్డి దుర్గాప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయంలో లక్షదీపోత్సవం

పాల్వంచ టౌన్, నవంబర్ 17 - ప్రభాతవార్త:

పాత పాల్వంచలో ప్రసిద్ధి చెందిన శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం రాత్రి దీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం పూజ చేశారు. దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రమిదల్లో వందలాది మంది మహిళలు దీపాలు వెలిగించారు. ఈ పూజాకార్యక్రమాల్లో దీదీలీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో రజని కుమారి, శ్యామలా ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి దంపతులు, కిలారి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

బోనకల్. ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే పేరుతో నిర్వహిస్తున్న సర్వే కొంత గందరగోళంగా ఉందన్నారు. ప్రజా పాలనను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో పరిపాలన చేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని



హెచ్చరించారు. గ్రామ, మండల స్థాయిలో సిపిఎం మహాసభలు పూర్తయ్యాయని, జిల్లా మహాసభ త్వరలోనే సత్తుపల్లిలో జరగనున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభ అనంతరం సిపిఎం ప్రజా పోరాటాలపై దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలలో సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాల నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వటం లేదని విమర్శించారు. జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టుల గురించి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళం ఇవ్వాలని అప్పుడే పాలకులు తల ఒగ్గుతారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాడు నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారి సురేష్ నాయకులు జొన్నలగడ్డ సునీత, గుడ్డురి ఉమ, తేళినేని నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, కోట నాగరాజు, పసుపులేటి నరేష్, తుళ్లూరు రమేష్, కందికొండ శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, తెల్లాకుల శ్రీనివాసరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని నాగేశ్వరరావు, చట్టు వీరబాబు, గుగులోతు నరేష్ పాల్గొన్నారు.

# అందరికీ వినియోగపడేలా క్లబ్ సేవలు

### నిలుస్తాం రిక్రియేషన్ క్లబ్ చైర్మన్ దొండపాటి

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నుండి మధిర పట్టణంలో వివిధ దశల్లో వేడుకలకు కేంద్రంగా ఉన్న రిక్రియేషన్ క్లబ్బును సామాన్య మత తరగతి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దామని క్లబ్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపం ఆధునికరణ పనుల అనంతరం తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి, రామనాథం, జిల్లా రంగస్థలం కళాకారుల సంఘం చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, 22వ వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ, చావా రామకృష్ణ, లగడపాటి పుల్లారావు, ములకలపల్లి మోహన్ రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నాలుగు దశాబ్దాల క్రితం రిక్రియేషన్ క్లబ్ గా ఉన్న ఈ భవనాలను ప్రజలందరికీ వివిధ వేడుకలకు సామాజిక కార్యక్రమాలకు ప్రజాహిత కార్యక్రమాలకు ఉపయోగించుకునే విధంగా సభ్యుల సహకారం దాతల తోడ్పాటు సమిష్టి గా ఆధునిక సౌకర్యాలతో పునర్నిర్మానం చేసినట్లు తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ఈ క్లబ్ కళ్యాణ మండపం సాధారణ అద్దె ప్రాతిపదికన ముందు సంప్రదించిన వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే జీవితకాల కమిటీ సభ్యుల ప్రయోజనాలతో పాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, దీనిలో భాగంగా మండల పరిధిలో వైద్య విద్యతోపాటు ఇతర ఉన్నత విద్యలలో సీట్లు సాధించి ఆర్థిక తోడ్పాటు కోసం ఎదురుచూస్తున్న వారికి తమ వంతు సహకారం అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే చారిత్రక నేపథ్యం కలిగిన మధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కళ్యాణ మండపం అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దడం అభినందనీయమని చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు శాశ్వత సభ్యులు కళ్యాణపు పుల్లారావు, నూరిబాబు రెడ్డి, ములకలపల్లి సరోజని, చల్లా సత్యనారాయణ, కొంక రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# లగచర్ల సంఘటనను రాజకీయం చేయవద్దు

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*

వికారాబాద్ జిల్లా లగచర్లలో జరిగిన సంఘటనకు అధికార కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు రాజకీయ రంగు పులిమి పరస్పర ఆరోపణలకు దిగడం మానుకోవాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అనా న్నరు. గూడూరులో ఆదివారం నిర్వహించిన ఆపార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది భూసేకరణకై వచ్చిన అధికారులు, భూములు కోల్పోతామేమోనన్న ఆవేదనతో రైతులకు మధ్య జరిగిన ఘర్షణగా మాత్రమే తీసుకోవాలన్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు కొరకు లగచర్ల, పులిచెర్లకుంట, రోటిబండతండాల్లో రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కోవడం ప్రభుత్వానికి సరైందికాదన్నారు. భూములు సేకరించాలని ఉంటే ముందుగా రైతులను కూర్చోబెట్టి మాట్లాడి వారికి భూమికి బదులుగా భూమి ఇచ్చి రైతుల అంగీకారం మేరకు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలో కేవలం ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే అమలైందని, మిగతావి అసంపూర్తిగానే ఉన్నాయన్నారు.



రేషన్‌కార్డులు లేక చాలా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని పరిస్థితి ఉందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేసారు. బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ నిరుద్యోగులకు అన్యాయం చేసే జిఓనం 29ని రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన మేలురకం విత్తనాలు వాడాలి

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*

రైతులు నాణ్యమైన మేలు రకం విత్తనాలు ఉపయోగించి పంటల్లో అధిక దిగుబడులు సాధించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని కల్వల గ్రామంలో ఆదివారం ఓ ప్రైవేటు విత్తన కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్




అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ఎఓ వెంకన్న, కంపెనీ ప్రతినిధులు నాగేంద్రబాబు, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాస్కెట్‌బాల్‌కు గణేష్

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*



చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాజ్యనంద న్ గ్రామంలో ఈనెల 19 నుండి జరగనున్న జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ఐ బాస్కెట్‌బాల్ పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పందుల గణేష్ ఎంపికైనట్లు పిడి కొమ్ము రాజేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గణేష్‌ను పాఠశాల హెచ్‌ఎం బి రాజుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త*

ఐకెపి విఓఎలను సెర్ ్ప ఉద్యోగులుగా గుర్తించాలని మండల విఓఎల సంఘం నాయకులు విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు విఓఎల సర్వీసులు రెగ్యులర్ చేయాలన్నారు. ఈమేరకు ఆదివారం కేసముద్రం మండలంలో పర్యటించిన మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వారు వినతిపత్రం అందజేసారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారికత కొరకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కొరకు శ్రమిస్తున్న విఓఎల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపినట్లు విఓఎల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాషమియా తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరి క్షేత్రంలో అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపారాధన

### వైభవ తీర్థంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త :*

క్రోధినామ సంవత్సరం, దక్షిణాయణం, శరత్ ఋతువు,కార్తీక మాసం,కృష్ణపక్షం,విదియ,ఆదివారము,చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనం అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును



బంగారుబావి నుండి తీసుకొని వచ్చి అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. కార్తీక మాసం రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి నవ కలశ పంచామృతాభిషేక సేవను విశేషంగా పూర్తిచేసి జగదేక సార్వభౌముడైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతా ంబరాలు ధరింపజేసి సువ ర్ణభరిత వజ్రా భర ణాల తో,సుగంధభరిత పుష్ప మాల లతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి, అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు నాలుగు వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పితృదేవతల తృప్తి కొరకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 21 అడుగుల ఎత్తు గల అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపాన్ని ప్రతిష్టించగా కార్తీక మాసం ఆరంభం నుండి ప్రతిరోజు భక్తులు అఖండ వైకుంఠ నారాయణమోక్ష దీపారాధన లోఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.




# మంగక్క ఆశయాలను సాధిద్దాం,

*గంగారం నవంబర్17ప్రభాతవార్త*



ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ,గూడూరు బయ్యారం మండలాల్లో అజ్ఞాత దళంలో పని చేస్తూ ప్రజలను చైతన్యపర్చిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంద గ్రామ నాయకురాలు ఈసాల మంగక్క ఆశయాలను సాధించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. గంగారం మండలం కొడిసేలమిట్ట గ్రామంలో సుదీర్ఘకాలం పార్టీకి సేవలందించి అనారోగ్యంతో మరణించిన ఈశాల మంగక్క పార్ధివ దేవం పై నేడు ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వెనుకబడిన ఆదివాసులు ఇతర పేద ప్రజల చైతన్యం కోసం తన జీవితాన్ని ధారపోసి ప్రజలకు అర్పించిన మంగక్క లాంటి ఎందరో విప్లమధ్య వీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపరుస్తున్న నేటి తరుణంలో మంగక్క లా0టి అపార అనుభవం ఉన్న కార్యకర్త మరణం తీరని లోటు అని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న మాట్లాడుతూ గ్రామంలో ఉంటూ అజ్ఞాత దళాలకు అనేక సేవలు అందించే వారిని పార్టీని నాయకత్వాన్ని సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ పోషించే వారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించి వారు కలలు కన్నా విప్లవన్నీ సాధించడమే మంగకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ జెడ్పిటిసి చంద్రా అరుణ మాస్ లైన్ నాయకులు నాయిని రాజు,గంగారం కొత్తగూడెం మండలాల మాస్ లైన్ కార్యదర్శి పూణెం ప్రభాకర్ డివిజన్ నాయకులు ఈగ బిక్షం,కురసం రంగయ్య,నాగేశ్వరరావు,బుచ్చి రాములు వీరస్వామి సురేష్ తదితరులు ఈ పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గం

*గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త*



టిఎస్‌యుటిఎఫ్ గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడిగా దబ్బకట్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రవీందర్, ఉపాధ్యక్షు డుగా సదరం దేవేందర్, కార్యదం ్శులుగా పి శ్రీలత, శివరాం, బి రాజు, కోషాధికారిగా ఎం రాజు, ఆడిట్ కమిటీ కనీ ్వనర్‌గా పి మంగ్యలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి నర్సయ్య తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డిఎలను అన్నింటినీ విడుదల చేయాలని, పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం

*సూర్యాపేట నవంబర్ 16 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శబరినగర్ నందు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన డిఎస్పి రవిశ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శబరినగర్ లో అన్ని మాలధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న దానం కార ్యక్రమాన్ని ఆదివారం నాడు సూర్యాపేట డిఎస్పి రవి ప్రారంభించారు

## గ్రూప్3 పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, సంఘమిత్ర కళాశాలలో జరుగుతున్న గ్రూప్3 పరీక్షా కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలలో సెల్‌ఫోన్ అనుమతి లేని కారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను కలెక్టర్ అనుసరించారు. తన సెల్‌ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. జిల్లాలో గ్రూప్3 పరీక్ష నిర్వహణకు 17కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్యసేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3సబ్జెక్టుల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే నేడు అనగా సోమవారం 18వ తేదీన ఉదయం ఒక పరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈతనిఖీల్లో కలెక్టర్ వెంట భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్‌లు తదితరులు ఉన్నారు.





## సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్,నవంబర్17,ప్రభాతవార్త:
ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి హన్మకొండ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28న జిల్లాకేంద్రంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 19 నుండి డిసెంబర్ 7వరకు జిల్లాలోని సాంస్కృతిక సారథులచే ప్రజాపాలన కళాయాత్ర నిర్వహించుటకు ఇప్పటికే ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని దానిప్రకారం జిల్లాలో ప్రణాళిక ద్వారా మూడు కళాబృందాలు ప్రతి రోజు మూడు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, వీరబ్రహ్మచారి, డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రాజు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పవన్‌కుమార్, జయశ్రీ, డిపిఎం తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:
వరంగల్ నగరంలో ఆదివారం జరిగిన గ్రూప్3 పరీక్షల నిర్వహణను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. నగరంలోని వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాల, సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన గ్రూప్3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణ గదులను, వైద్య సదుపాయాల తో పాటు ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగి నగ్రూప్ త్రీ పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని, మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు మాత్రమే హాజరైయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్, తదితరులు ఉన్నారు.





## రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారంతో మిల్లుకు లాక్

పరారీలో రైస్ మిల్ యజమాని...?!
విచారణ చేసేందుకు సిద్ధమైన విజిలెన్స్ రెవెన్యూ అధికారులు



రేగొండ,ప్రభాతవార్త
మండల కేంద్రంలో ఓ రైస్ మిల్లులో రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారంతో మిల్లుకు రెవెన్యూ అధికారులు లాక్ చేసినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే రేగొండ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీనివాస రైస్ మిల్లులో గత ఏడాది ప్రభుత్వం రా రైస్ పట్టేందుకు పర్మిషన్ ఇచ్చింది. ప్రభుత్వం అనుమతితో వడ్లను దిగుమతి చేసుకున్నారు. కానీ ప్రభుత్వంకు ఇవ్వాల్సిన ఔటింగ్ క్వింటాలకు 67 కిలోల చొప్పున ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని మిల్లు యజమాని అమ్ముకున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. కాగా గత కొన్ని రోజుల క్రితం అధికారులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన ఆ బియ్యాన్ని ఇవ్వాలని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిసింది. నెల రోజుల సమయం కూడా ఇచ్చినట్లు సమాచారం. రెండు నెలల నుంచి రేషన్ బియ్యం దిగుమతి...?! ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం ఎట్లాగనే ఇయ్యాలనే ఆలోచనతో రైస్ మిల్ యజమాని రేషన్ బియ్యాన్ని కొంటున్నాడని తెలిసింది. గత రెండు నెలల నుండి కొంతమంది అధికారుల అండదండతో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. కాగా సమాచారం మేరకు శనివారం సాయంత్రం రెవెన్యూ అధికారులు మిల్లుకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మిల్లుకు తాళం వేసి రైస్ మిల్ యజమాని పరారైనట్లు తెలిసింది. రైస్ మిల్ యజమానికి ఫోన్ చేసి మిల్లు వద్దకు రావాలని కోరినప్పటికీ రాకపోవడంతో అధికారులు లాక్ చేసి వెనుతిరిగినట్లు సమాచారం. లాక్ చేసింది నిజమే : తాసిల్దార్ శ్వేతారావు రైస్ మిల్లు కు లాక్ చేసింది నిజమేనని తాసిల్దార్ శ్వేతారావు అన్నారు. రైస్ మిల్లులో రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారంతో ఆ రైస్ మిల్లుకు వెళ్లామని అన్నారు. యజమాని అందుబాటులో లేకపోవడంతో లాక్ చేసినట్లు తెలిపారు. సోమవారం విజిలెన్స్ అధికారుల తో కలిసి రైస్ మిల్లులో సోదరులు నిర్వహిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ రైస్ మిల్లుల యజమానులు పెద్ద ఎత్తున రేషన్ బియ్యం దందా చేస్తున్నట్లు మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రారంభమైన కొనుగోలు ధాన్యంతోపాటు బోనస్ చెల్లింపులు

### జిల్లాలో దొడ్డురకంకు 50కోట్లు సన్నరకం ధాన్యంకు 33లక్షలు చెల్లింపులు

### కొనుగోళ్లు పూర్తయ్యేవరకు అలర్ట్‌గా ఉండాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
రాష్ట్రప్రభుత్వం దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపుల ప్రక్రియను ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా రైతులకు అందాల్సిన బోనస్ డబ్బులు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. ఈ ఖరీఫ్ సీజన్‌కు గాను ఈనెల 16న రైతులు బోనస్ డబ్బులను ప్రభుత్వం విడుదల చేసిందని, దీంతో సన్నరకం వరి సాగుచేసిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జనగామ జిల్లాలోఇప్పటివరకు దొడ్డురకం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూ.50కోట్లు, అలాగే సన్నరకం ధాన్యంకు రూ.33లక్షలు రైతులకు చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. జనగామ జిల్లాకు సంబంధించి 74,297ఎకరాల్లో సన్నరకం, 1,31,529 ఎకరాల్లో దొడ్డురకం మొత్తం 2,05,926ఎకరాల్లో రైతులు వరిసాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 181కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు.

ప్రతి కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉండాల్సిన యంత్రాలు, రైతులకు కనీస మౌళిక సదుపాయాలను నిర్వాహకులు ఏర్పాటుచేశారని, ఏరోజు వచ్చిన ధాన్యం అదేరోజు కొనుగోలు జరిగేలా అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓఎంపీఎస్‌లో అప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతీరోజు అదనపు కలెక్టర్లు, జిల్లాస్థాయి అధికారులు మండలస్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 5839మంది రైతులనుంచి 30974మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అలాగే 645మంది రైతులనుంచి సన్నరకం 2847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. మొత్తం 6484మంది రైతులకు మద్దతు ధర చెల్లింపులతో పాటు అలాగే సన్నరకం పండించిన రైతులకు మద్దతు ధరతోపాటు అదనంగా రూ.500లతో కలిపి రైతుల అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయన్నారు. ఇప్పటివరకు 50కోట్ల నగదు దొడ్డురకం ధాన్యంకు, 33లక్షలు సన్నరకం ధాన్యంకు చెల్లింపులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. మరో రెండురోజుల్లో ఆన్‌లైన్‌ప్రక్రియ పూర్తి కాగానే మరో 28కోట్లు రైతుల అకౌంట్లలో జమ కానున్నాయని కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలియచేశారు. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేవరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అలర్ట్‌గా ఉండాలని కలెక్టర్ సూచించారు.